## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఇవాళ చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్...

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

## అల్లు అర్జున్ అరెస్ట్ పై నటుడు సుమన్ స్పందన

సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ హైకోర్టు బన్నీకి బెయిల్ ఇచ్చినప్పటికీ... సాంకేతిక కారణాల వల్ల ఆయన ఒక రాత్రి చంచల్ గూడ జైల్లో గడపాల్సి వచ్చింది. జైలు నుంచి బన్నీ విడుదలైన తర్వాత పలువురు సినీ ప్రముఖులు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

సూర్యాపేట | మంగళవారం | 17-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 309 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఏపీలో నేడు...
# రాష్ట్రపతి పర్యటన

- మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం
- హాజరుకానున్న రాష్ట్రపతి ముర్ము
- ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ఏపీ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

విజయవాడ,డిసెంబర్16,(నిజం చెపుతాం) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు రాష్ట్రపతి ముర్ము విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టుకు రానున్నారు. మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) తొలి స్నాతకోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నారు.కాగా, ఈ స్నాతకోత్సవంలో ముర్ము 49 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ముర్ము సాయంత్రం 4.15 గంటలకు గన్నవరం నుంచి హైదరాబాద్ వెళతారు.

## అదానీ, మణిపూర్ అంశాలను నిరసిస్తూ
# కాంగ్రెస్ ఛలో రాజ్ భవన్...

## నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లనున్న నేతలు

- పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన

**హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెపుతాం) 18న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ పీసీసీ నిర్ణయించింది. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు పాల్గొననున్నారు.**



గౌతమ్ అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని నరేంద్రమోదీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఈ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు అమెరికాలో కేసు నమోదైన విషయం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అలాగే మణిపూర్‌లో అల్లర్లు జరిగినప్పటికీ ప్రధాని మోదీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.వీటిని నిరసిస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. దీంతో 18వ తేదీ ఉదయం 11 గంటలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా రాజ్ భవన్‌కు వెళ్లనున్నారు.



## రాజకీయాల్లో మూఢ భక్తి
# పనికిరాదు: ఖర్గే

**మోదీ డిక్టేటర్ గా తయారయ్యేందుకు దగ్గరగా ఉన్నారు**

- రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ
- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఏఐసీసీ చీఫ్ ఖర్గే

న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెపుతాం) ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మరోసారి ప్రధాని మోదీని, బీజేపీ టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. వ్యక్తి పూజ ఎప్పటికీ మంచిది కాదని, ముఖ్యంగా ఓ రాజకీయ నేత పట్ల మూఢ భక్తి ముమ్మాటికీ చేటు అని వ్యాఖ్యానించారు. అలాంటి భక్తి రాజకీయ నేతను నియంతగా మార్చేస్తుందని ఖర్గే హెచ్చరించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."ఓ మతం పట్ల భక్తి ఉంటే అది ఆత్మ శుద్ధి కలిగిస్తుంది. కానీ రాజకీయాల్లో భక్తి ఉంటే అది కచ్చితంగా పతనానికి దారితీస్తుంది... అంతిమంగా ఓ నియంతను తయారుచేస్తుంది. మీరందరూ ఇప్పుడు చేస్తున్నది అదే... మీరు (బీజేపీ శ్రేణులు) డప్పు కొడుతూ ఆయన (మోదీ)ను నియంతృత్వం దిశగా నెడుతున్నారు. రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారందరూ అందులోని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి" అని ఖర్గే స్పష్టం చేశారు.

## ప్రభుత్వ అరాచకాలను
# సభలో నిలదీస్తాం

### రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు: కేటీఆర్



- అసెంబ్లీలో ప్రభుత్వ తీరును అందరూ గమనిస్తున్నారన్న కేటీఆర్
- రైతుల తరపున పోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును శాసనసభలో చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. ఈ క్రమంలో సభ రేపటికి వాయిదా పడింది. దీంతో, శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ముగ్గురు లగచర్ల రైతులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్లారని మండిపడ్డారు. కొడంగల్ నీ జాగీరా? అని రేవంత్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. రైతుల తరపున పోరాటం చేస్తామని చెప్పారు. అదానీతో రేవంత్ దోస్తీని నిలదీయాలనే ఉద్దేశంతో వారి ఫొటోలు ఉన్న టీషర్టులతో వస్తే అసెంబ్లీలోకి వెళ్లనీయలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను సభలో నిలదీస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అరాచక ప్రభుత్వమా? అని ప్రశ్నించారు.



## 103 ఎకరాల్లో ఏపీ
# అసెంబ్లీ నిర్మాణం

**మంత్రి నారాయణ**

అమరావతి,డిసెంబర్16,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఈ సాయంత్రం 43వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఆర్డీఏ సమావేశం వివరాలను మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు.రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఏపీ అసెంబ్లీని 103 ఎకరాల్లో భారీ స్థాయిలో నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.. అసెంబ్లీ సమావేశాలు లేనప్పుడు ప్రజలకు ప్రవేశం కల్పించి, టవర్ పై నుంచి అమరావతి నగరం మొత్తం చూసేలా డిజైన్ చేస్తున్నామని చెప్పారు.

## దేశంలో నక్సలైట్ల
# శకం ముగిసింది

### 31 మార్చి 2026 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తరిమేస్తాం: కేంద్రహోం మంత్రి

- ఏడాది కాలంలో 287 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు హతమార్చాయన్న
- నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసిపోయి అభివృద్ధికి సహకరించాలని సూచన



న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెపుతాం) దేశంలో నక్సలిజం చివరి అంకంలో ఉందని, మార్చి 2026 నాటికి దానిని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన దాదాపు 30 మంది మాజీ నక్సల్స్‌తో ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో అమిత్ షా నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపుతామని నొక్కి వక్కాణించారు. గత ఏడాది కాలంలో 287 మంది నక్సల్స్‌ను భద్రతా దళాలు హతమార్చాయని, 1000 మందిని అరెస్ట్ చేయగా, 837 మంది లొంగిపోయారని అమిత్ షా తెలిపారు. నక్సలిజంపై మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కఠిన వైఖరి కారణంగా గత నాలుగు దశాబ్దాల్లో తొలిసారి పౌరులు, భద్రతా బలగాల మరణాల సంఖ్య 100 లోపునకు పడిపోయిందని వివరించారు.'నక్సల్ రహిత.. డ్రగ్ రహిత ఇండియా' కలను సాకారం చేయడంలో ఛత్తీస్‌గఢ్ పోలీసుల కృషిపై హోంమంత్రి ప్రశంసలు కురిపించారు. వారి సహకారాన్ని సువర్ణాక్షరాలతో లిఖించాలని కొనియాడారు. మిగిలిన నక్సలైట్లు కూడా హింసా మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మీరు లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలవాలని చేసిన ప్రయత్నాలు ఫలించినందుకు తాను ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నానని అమిత్ షా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వంలో మాత్రం
# కక్ష సాధింపు చర్యలు ఉండవు

- మంత్రి పొంగులేటి
- ఈ-కార్ రేసింగ్‌పై ఏసీబీకి సీఎస్ లేఖ రాస్తారన్న మంత్రి



హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెపుతాం) ఈ-కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతించారని, అయితే ఈ వ్యవహారంలో కేటీఆర్ అరెస్ట్‌పై తానేమీ మాట్లాడనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చట్టం మాత్రం తన పని తాను చేసుకుపోతుందన్నారు. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... విచారణకు గవర్నర్ అనుమతించిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి... ఏసీబీకి తెలియజేస్తారన్నారు. ఈ-కార్ రేసింగ్‌లో చట్ట ప్రకారమే ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## ఈ నెల 18 నుంచి మార్చి నెల కోటా
# తిరుమల టికెట్ల విడుదల

- ఆన్ లైన్ లో టికెట్లు విడుదల చేయనున్న టీటీడీ
- అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా భక్తులు టికెట్లు పొందాలని వెల్లడి



తిరుపతి,డిసెంబర్16,(నిజం చెపుతాం) తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మార్చి నెలకు సంబంధించి వివిధ ఆర్జిత సేవలు, దర్శనాల టికెట్లను ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు విడుదల చేయనుంది. శ్రీవారి సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవల టికెట్లను డిసెంబరు 18న ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు. ఈ టికెట్లు పొందిన వారు డిసెంబరు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు నగదు చెల్లించి లక్కీ డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇక, శ్రీవారి కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ టికెట్లను డిసెంబరు 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

## నెహ్రూ లేఖలను
# తిరిగిచ్చేయండి..

- రాహుల్ గాంధీకి 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం' లేఖ



న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెపుతాం) భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ రాసిన వ్యక్తిగత లేఖలను సోనియా గాంధీ తీసుకున్నారని, వాటిని తిరిగి ఇచ్చేయాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ(పీఎంఎంఎల్)' అధికారికంగా లేఖ రాసింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో 2008లో సోనియా ఈ లేఖలను తీసుకున్నారని పేర్కొంది. సెప్టెంబరులో సోనియా గాంధీకి ఇదే విషయమై 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం' ఒక లేఖ రాసింది. తాజాగా డిసెంబర్ 10న రాహుల్ గాంధీకి లేఖ రాయడం గమనార్హం. లేఖలను అసలు రూపంలో తిరిగి ఇచ్చినా లేదా డిజిటల్ కాపీల రూపంలో అందించినా ఫర్వాలేదని పీఎంఎంఎల్ సభ్యుడు రిజ్వాన్ కద్రీ కోరారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల




హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెపుతాం) తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ ఉంటాయని తెలిపింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష ఉంటుందన్నారు. జనవరి 30న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ ఉంటుందని తెలిపింది. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు మార్చి 5, 7, 11, 13, 17, 19, 21, 24 తేదీల్లో... ఇంటర్ సెకండియర్ పరీక్షలు మార్చి 6, 10, 12, 15, 18, 20, 22, 25 తేదీల్లో జరగనున్నాయి.

# గాదరి కిషోర్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాత్రి విద్య సాగర్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 16,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా బిర్ఎస్ నారాయణపురం మండల నాయకులు శివరాత్రి విద్య సాగర్ ఆయనను కలిసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ లో గౌరవ అతిథిగా మిర్యాలగూడకు చెందిన డాక్టర్ మూసా ఆలీ ఖాన్

మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్)టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ 2024 కార్యక్రమం విజయవాడలో వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, గాయకుడు, నటుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ గౌరవ ఆత్మీయ అతిథిగా ఆహ్వానించబడ్డారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ పార్టనర్స్ శ్రీమతి బి. రాధికారావు (అడ్వకేట్, ఇంటర్నేషనల్ ఎంటర్ప్రెన్యూర్ %ఽ% సోషల్ యాక్టివిస్ట్), శ్రీమతి భబితా జైన్ (బిజినెస్ ఉమెన్), డాక్టర్ గాజుల శ్రీదేవి (అనూ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్) తదితర ప్రముఖులు పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో సినీ సెలబ్రిటీలు, డాక్టర్లు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులు, కళాకారులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొని ఆవిష్కరణలో భాగమవుతున్నారు. స్పెషల్ పెర్ఫార్మెన్స్, రన్‌వే ఫ్యాషన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ, “టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ 2024 లో నన్ను గౌరవ అతిథిగా ఆహ్వానించిన నిర్వాహకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా ఉంది. నా ప్రస్థానంలో నాకు అండగా నిలుస్తున్న మీడియా, సినీ పీఆర్ ఓలు, కళాకారులు, గాయకులు, సామాజిక మాధ్యమాల ద్వారా నన్ను ఆశీర్వదిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అన్నారు.




# మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి చోటు కల్పించాలి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్16,(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షులు శ్రీను నాయక్ కోరారు.తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని,ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అన్నారు.గతంలో ఎంపీగా,ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉన్న ప్రజా నాయకుడు మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని శ్రీను నాయక్ తెలిపారు.



# మిర్యాలగూడలో ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ నాయకుల ఆందోళన - సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం



మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్)మిర్యాలగూడ: ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఏఐసిటీయూ జిల్లా కార్యదర్శి ధిరవత్ మోహన్ నాయక్, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు తలవంచిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ, కార్మికుల సంఖ్యను తగ్గించుతూ లక్షలాది కార్మికులను అసంఘటిత రంగంలోకి నెట్టివేస్తున్నారని చెప్పారు.తదనంతరం వారు అన్నారు, “44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి పెట్టుబడిదారులకు మేలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమైంది. తెలంగాణలో కూడా ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేనందున అసంఘటిత కార్మికుల సంక్షేమం తీవ్రంగా ప్రభావితమవుతోంది. సమాన పనికి సమాన వేతనం అందించడంతో పాటు అసంఘటిత కార్మికుల కోసం సమగ్ర కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ జిల్లా నాయకులు కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పూజా ఉత్సవాలు

మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్) మిర్యాలగూడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కలశం మరియు మండల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు కేరళ సాంప్రదాయ వాయిద్యాల శబ్దంతో కలశ ఊరేగింపు ప్రారంభమై, అశోక్ నగర్‌లో గుడిపాటి నవీన్ ఇంటి నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కమిటీ సభ్యులు ముక్కపాటి వెంకటేశ్వరరావు, దేశిడి శేఖర్ రెడ్డి, రవి నాయక్, గోదాటి జానకిరామ్ రెడ్డి, రాజేందర్ (కిరణం), నాగేంద్ర పాల్గొన్నారు.ఉదయం 9 గంటల నుండి స్వాములచే దీపారాధన, నవాభిషేకాలు, అష్టాదశ సోపాన పూజలు, తీర్థ ప్రసాద పంపిణీ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.



ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, తీర్థ ప్రసాద వినియోగాలు పొందారు.ఈ పూజా కార్యక్రమాల్లో స్వాములు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొనడం విశేషం. .

# ఆలేరు లో ప్రారంభమైన ధనుర్మాస పూజలు



ఆలేరు డిసెంబర్ 16 (నిజం చెపుతాం) ధనుర్మాసం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గోదా సమేత రంగనాయక దేవాలయం లో సోమవారం నాడు ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి.అర్చకులు మంగళగిరి శేషగిరి మరియు రాజు పంతులు స్వామి అమ్మ వార్లకు పూజలు నిర్వహించారు.మహిళలు పాశురాలు చదివి,మంగళ హారతులతో దీపారాదన చేశారు.ధనుర్మాస విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు.నెల రోజుల పాటు జరిగే ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు హాజరై స్వామి,అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని అన్నారు.పూజా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి సభ్యులు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు.

# ముగ్గురి జీవితానికి పరీక్ష కేంద్రంలో స్ఫూర్తిదాయక ఘట్టం

మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలకు చండూరు మండలానికి చెందిన నాగేంద్ర తన భర్త బాబుతో కలిసి వచ్చి అందరి దృష్టిని ఆకర్షించారు. నాగేంద్ర పరీక్ష రాయడానికి ముందుగా తన మూడు నెలల పాపకు పాలు తాపించి, తన భర్త అన్నేపాక బాబుకు అప్పగించారు. బాబు, పంచాయతీ కార్యదర్శి హోదాలో ఉండి, పరీక్ష పూర్తి అయ్యే వరకు బిడ్డను సంరక్షించడం విశేషం.పరీక్షా కేంద్రంలో ఇది చూసిన వారు ఈ కుటుంబం జీవన పోరాటాన్ని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించగా, రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.స్ఫూర్తిదాయక ఘట్టం: నాగేంద్ర స్ఫూర్తిని గుర్తించిన వ్యక్తులు ఈ సంఘటనను ఓ శక్తివంతమైన కుటుంబ పూర్వగ్రహం కింద అభివర్ణించారు. ఆమె భర్తకు పిల్లల పర్యవేక్షణ బాధ్యత తీసుకోవడమే కాకుండా, ఆమెకు పరీక్షల్లో సక్సెస్ సాధించడానికి సహాయం అందించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది.



# రాష్ట్రస్థాయి సీఎం కప్ బేస్ బాల్ టోర్నమెంట్ సెలక్షన్స్: పట్టణ కాంగ్రెస్ నేతల చురుకైన సహకారం

మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్) రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 క్రీడోత్సవాలకు సంబంధించిన జిల్లా బేస్ బాల్ టీమ్ సెలక్షన్ ఎన్ ఎస్ పి గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ జానీ, మాజి సర్పంచులు చల్లా అంజిరెడ్డి, కిరణ్ కుమార్, చిర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోంది. క్రీడల ద్వారా యువతలో శారీరక-మానసిక అభివృద్ధికి తోడ్పాటునివ్వడం లక్ష్యంగా పెట్టుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 7 నాటికి పూర్తి చేయడం జరిగింది. విజేతల ఎంపిక తరువాత రాష్ట్రస్థాయిలో తుది పోటీలు జరుగుతాయి.ఇది క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశం అని నిర్వాహకులు తెలిపారు.



# పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత...



రాజాపేట,డిసెంబర్ 16(నిజంచెపుతాం) పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణం కోసం పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బూరుగు మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు నిర్మించిన ఆదనపు తరగతి గదిని వారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, జానయ్య, లెనిన్, శ్రీదేవి, అనిత, అరుణ, వెంకటేశ్వర్లు, సునీత పాల్గొన్నారు.

# ఆహార అలవాట్లపై విద్యార్థులకు అవగాహన






రాజాపేట,డిసెంబర్ 16( నిజంచెపుతాం) మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు అనే అంశం విద్యార్థులకు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గూర్చి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వివిధ ఆహారపు అలవాట్ల పై క్విజ్ కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ఐజీడీ కోఆర్డినేటర్ ప్రవీణ్,డాక్టర్ ప్రదీప్,సత్యానంద్, నాయకులు రంగ నరేష్,ఎండి,షరీఫ్, గణేష్ ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## - మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న

మునుగోడు నవంబర్ 16 (నిజం న్యూస్): మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి లేకపోతే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మునుగోడుకు అన్యాయం చేసినట్లే అవుతుంది గత టిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా వారి అవినీతి ఎండగట్టుతూ అహర్నిశలు పోరాడి తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ ను గద్దె దింపడంలో ప్రధాన పాత్ర వహించి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కృషి చేసి నల్గొండ జిల్లాలో 11 స్థానాలు గెలుపునకు కృషిచేసి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కృషిచేసి కాంగ్రెస్ పార్టీకి అధికారం తేవడంలో రాజగోపాల్ రెడ్డి కృషి ఎంతో ఉంది అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతూ అభివృద్ధిలో ముందుగా నిలిచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ప్రతి వ్యక్తి కష్టసుఖాలు తెలుసుకుంటూ అదేవిధంగా ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారుల పనితీరును వివిధ శాఖల పనితీరులను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చేయుటలో ముందు నిలబడిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి కాబట్టి కాంగ్రెస్ అధిష్టానం మన రేవంత్ రెడ్డి దృష్టిలో పెట్టుకొని రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ గెలుపునకు చేసిన కృషి దృష్టిలో పెట్టుకొని మా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలి లేకపోతే కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి మా మునుగోడుకు అన్యాయం చేసినట్లుగా మేము గుర్తిస్తాం కావున మా ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కోరుకుంటున్నారు...

# భువనగిరి జూనియర్ కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 16(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను గత ప్రభుత్వం హయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చొరవతో ఏజిఐ వారి సి ఎస్ ఆర్ నిధుల నుండి గుట్టను తొలగించి మైదానంలో మొత్తం మట్టిని నింపి ప్రజలకు సౌకర్యంగా చదును చేయడం జరిగింది. అదే విధంగా ఈ మైదానం ప్రాంతంలో మినీ ఫుట్ బాల్ గ్రౌండ్ ను కూడా క్రీడాకారుల కోసం నిర్మించడం జరిగినది. దానిని వెంటనే అందుబాటులోకి తెచ్చి గత ప్రభుత్వంలో అన్ని క్రీడల కోసం, ప్రతిరోజు ఉదయం,సాయంత్రం వాకింగ్,రన్నింగ్ ట్రకులకు సంబధించిన ఎస్టిమేషన్లను గతంలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది.ఆ పనులను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని భువనగిరి పట్టణంలోని క్రీడాకారులకు,వాకర్స్ కు వెంటనే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని లేని యెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి పెద్దయెత్తున ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ,మండల సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి..బుడిగ జంగాల జిల్లా అధ్యక్షుడు చింతల రాజు

రాజపేట,డిసెంబర్ 16(నిజంచెపుతాం) రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎనలేని అభివృద్ధి జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా బేడ బుడిగ జంగాల అధ్యక్షుడు చింతల రాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఆర్భాటలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పదవులపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదన్నారు. రైతు భరోసా మహాలక్ష్మి పథకం కింద 2500, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, పింఛన్ల పెంపు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# కార్తీక కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 16(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల తెర్యాల గ్రామానికి చెందిన దొంతిరి నర్సింహారెడ్డి గారి కుమారుడు దొంతిరి కార్తిక్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు.ఇట్టి విషయం తెలిసిన వెంటనే సోమవారం హైదరాబాద్ లోని కొంపల్లిలో ఆయన నివాసానికి వెళ్లి కార్తీక్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కార్తిక్ తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని తెలియజేసారు.



# గోపూజతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్ నగర్ డిసెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ స్థానిక అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం గోపూజతో ప్రారంభమయ్యాయి. మొదట గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ కావించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణ ధారణ,అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. గోదా అమ్మవారిని, వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్రాలతో, పూలు, తులసిమాలతో అందంగా అలంకరించారు. ఇట్టి సందర్భంగా దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ప్రసాదాలు రుచికరంగా తయారు చేసేట్టుగా ఏర్పాటు గావించారు. మొదట భక్తుల గోత్రనామాలతో పూజ చేసారు. గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి అర్చకులు మురళీకృష్ణమాచార్యులు స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, మోహనాచార్యులు, కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, నందయ్య, పొనుగుబాటి అశోక్, రామిశెట్టి రాము, కంచర్ల అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, వెన్న పద్మ, భారతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతనకల్ మండల పార్టీ అధ్యక్షులు.... బీసీలకే చెందాలి..

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 16 నిజం చెప్పుతాంసమకాలిక అంశాల మీద పూర్తి పరిజ్ఞానము ఉండి మండలంలో విద్యావేత్త అయి ఉండి కాంగ్రెస్ పార్టీకి 10 సంవత్సరాల నుంచి సేవ చేస్తున్న వ్యక్తులకు, బీసీ కులాలకు మండల పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని గత 20 నుంచి 30 సంవత్సరాల అయినటువంటి అగ్ర కులాలే ఈ మండల పార్టీ అధ్యక్షులుగా ఉంటున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేసింది బిసి డిక్లరేషన్కు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పరిశీలించి ,మా నూతనకల్ మండలం నుండి ఒక బీసీ మేధావి వర్గం నుండి విద్యావేత్తకు ఇవ్వాలని బీసీ ఉప కులాలు సంఘాలు బీసీ సంఘాలు మొత్తం కూడా డిమాండ్ చేస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీ డిక్లరేషన్కు రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా బీసీ అభ్యర్థిని మండల పార్టీ అధ్యక్షులు చేయాలని పలువురు బీసీ ప్రజాప్రతినిధులు బీసీ సంఘ నాయకులు కోరుతున్నారు

# పట్టణ ముస్లీం మైనార్టీ కమిటీ సభ్యులుఎన్నిక..

**- ముస్లింమైనార్టీ అధ్యక్షుడిగా యం. ఏ ఖాదర్ పాష, .**

**- ఉపాధ్యక్షుడిగా లింగం భాష ఏకగ్రీవ ఎంపిక.**




నేరేడుచర్ల 16 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల ముస్లీం మైనార్టీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. స్థానిక జాన్పహాడ్ రోడ్డులోని పెద్ద మసీద్ లో ఏర్పాటు చేసిన ముస్లీం మైనార్టీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. మైనార్టీ ఎన్నికల అధికారిగా మౌలానాఅబ్దుల్ ఖాదర్ సమక్షంలో నూతన మైనార్టీ కమిటీ సభ్యుల ఎంపిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా యం.ఏ ఖాదర్ పాష, ఉపాధ్యక్షుడు షేక్ బాషా(కౌన్సిలర్), కార్యదర్శి అబుల్ హఫీజ్, సహయ కార్యదర్శి అబ్దుల్ ఇస్తియాక్, కోశాధికారి యూసుఫ్, సలహాదారులుగా ఖాదర్ ఖాన్ మీరా ఇబ్రహీం, రహిం, కరిముల్లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ముస్తాఫా, ముజిత్, అక్రమ్, మునవర్, మీరా, జాని హుస్సేన్ రసుల్ జాని పాష సైదా షేక్ ఖాదర్ కలిమ్ మునిర్ అబ్దుల్ రహమాన్ షరిఫ్ రహమతుల్లా నజీర్ హుస్సేన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఎన్నికకు సహకరించిన ముస్లిం మత పెద్దలకు మైనార్టీ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఎం

# మన్నారాయణధనుర్మాసం సందర్భంగా సుప్రభాత సేవ



హుజూర్ నగర్ డిసెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, మరియు అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చన , సేవా కాలము, ఆరగింపు, స్వామివారికి, అమ్మవారికి, ఆల్వార్లకు, మంగళాశాసనము, మొదటి పాశుర తాత్పర్యం బావం దేవాలయం ప్రాంగణంలో లిపల్లకి సేవ, తదనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, టిపిరిశెట్టి హరీష్ కుమార్, మెరిగా కవిత, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు, ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని పూర్ణ, రాగం లింగయ్య, మాడుగుల కనకయ్య, మాడుగుల చిన్న మల్లయ్య, యరగాని గురవయ్య, లక్ష్మీనారాయణ, అనసూయమ్మ, పద్మ, ఎలమంచమ్మ, సక్కుబాయమ్మ, లక్ష్మీ, నాగలక్ష్మి, నాగమణిఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు, పాల్గొన్నారు,

# లయన్స్ క్లబ్ లయన్ తాటికొండ జానకిరామ్ రెడ్డి సౌజన్యంతో బెనర్జీ హాస్పిటల్ నందు ఉచిత గుండె ఎముకల వైద్య శిబిరం




నేరేడుచర్ల 16 ( నిజం చెపుతాం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో లయన్ తాటికొండ జానకిరామ్ రెడ్డి గారి సౌజన్యంతో బుధవారం రోజు బెనర్జీ హాస్పిటల్ మున్సిపాలిటీ ఆఫీసు రోడ్ నందు మెగా ఉచిత గుండె ఎముకల వైద్య శిబిరం సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరణ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన జరిగినది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు గాట్ కోఆర్డినేటర్స్ గుండా సత్యనారాయణ రాచకొండ శ్రీనివాస్ గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ పూర్వ అధ్యక్షులు కందిమండ శ్రీనివాస్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ నీలా శ్రీనివాస్ బాలిన సైదులు మాసెట్టి సైదయ్య ఉప్పుల లక్ష్మారెడ్డి టి రామూర్తి బికోజి మొదలగు వారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని పేద ప్రజలు ఈ శిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేసుకోవాలని తెలిపారు

# శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు...

**- ఆలయ కమిటీ చైర్మన్ కొణతంసత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, 16 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలను అంత్యం వైభంగా సోమవారంనిర్వహించారు. వేదపండితులు మొలుగు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పూజారులు ఉపేంద్ర శరమ్మ, వెంకటరమణ శర్మలు ప్రత్యేక పూజలు చేసి తిరుప్పావై సేవా కాలాన్ని నిర్వహించారు. వేకువ జామునే మహిళలు ఆలయానికి చేరుకోని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అతిధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగిందిభక్తులకు కావాల్సిన ఏర్పాట్లును ఆలయ కమిటీ పర్యవేక్షించడంతో పాటు ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్రావు, ఎస్సై రవిందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, రాచకొండ నాగమదవరావు, గోపాల్ రెడ్డి, కృపాకర్, రమేష్, వెంకటరెడ్డి, శ్రీరాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సైదులు, వెంకటేశ్వరరావు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులకై చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

గరిడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 నిజం చెబుతాం: పల్లెల అభివృద్ధి కొరకు మాజీ సర్పంచులు గ్రామాలలో చేసిన పనుల పెండింగ్ బిల్లులకై సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసిన గరిడేపల్లి ఎస్ ఐ సలిగంటి నరేష్ ఈ సందర్భంగా మాజీ సర్పంచులు నిజం న్యూస్ తో మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కొరకై సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అప్పులు తెచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినామని పెండింగులో ఉన్న బిల్లులు మొత్తం ఇవ్వాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అన్యాయమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం పూర్తి అయిన ఇప్పటివరకు పెండింగులో ఉన్న బిల్లులు మంజూరు చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులకు వడ్డీకి తెచ్చిన లక్షల రూపాయలకు వడ్డీలు అయి భారీగా ఆర్థిక భారం పడుతుందని సర్పంచులు తమ ఆవేదన తెలియజేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మాజీ సర్పంచుల ఇబ్బందులను గమనించి పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు,పొనుగోడు సర్పంచ్ జోగు అరవింద రెడ్డి, రామచంద్రపురం సర్పంచ్ సుధీర్, సర్వారం సర్పంచ్ నాగిరెడ్డి, వెంకట్రాంపురం సర్పంచ్ గాలి రామకృష్ణ, లక్ష్మీపురం సర్పంచ్ కుసుమ శ్రీనివాసరెడ్డి, కోదండరాంపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి,హుజూర్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు తెలపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ మంజూరు చేయాలి

**- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



గరిడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 నిజం చెబుతాం:రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి ఇండ్లను కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు లో భాగంగా ఈ రోజు గరిడేపల్లి మండలం లోని కాల్వపల్లి గ్రామం లో జరిగిన పార్టీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేపట్టనందున, పేదలు ప్రజలు లక్షలమంది, వానకు కురిసే, ఎండకు ఎండే ఇండ్లలో బిక్కు బిక్కు మంటూ నివసిస్తున్నారని, తుపాన్ వచ్చిందంటే కుటుంబం మొత్తం వర్షంలోనే వుండే పరిస్థితి వున్నదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, పేదవారిని, అసలు ఇండ్లు లేక నిరాశ్రయులుగా వున్న వారికి మొదటి ప్రాదాన్యతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ గ్రామ కార్యదర్శి చేవ వెంకన్న, సాగి సరోజనమ్మ, చేవ్వా సైదులు, పొర్ల లక్సయ్య, జాల రామయ్య, యల్లావుల రామయ్య

# మానుకోట ఉషోదయ వాకర్స్ నూతన కమిటీ ఎన్నిక




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16,( నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణ ఉషోదయ వాకర్స్ లక్ష్యాలను,సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ఇనుమడింప చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తానని నూతన అధ్యక్షుడు పాలవెందల మల్లయ్య అన్నారు.మానుకోట శివారులో జరిగిన ఉషోదయ వాకర్స్ ఏడవ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొగా, సీనియర్ సభ్యులు సుంకర వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.అధ్యక్షులుగా పాలబిందెల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా, ఆకుల శంబయ్య, కోశాధికారిగా, తండసదానందం,ఉపాధ్యక్షులుగా, నల్లు సుధాకర్ రెడ్డి,దాసరి ప్రసాద్,కళ్లెం వెంకటరెడ్డి,కార్యదర్శులుగా, సోమ గోవర్ధన్,కన్న అశోక్,కాపరబోయిన శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా, పమ్మిరాజు, సుంకర పరంధామయ్య, నక్క నాగార్జున,బొల్లం శ్రీనివాస్,సలహాదారులుగా, ఇమ్మడి కృష్ణమూర్తి, సాదు మైపాల్ రెడ్డి,జంగాల విజయ్,బొడ్డుపల్లి ఉపేంద్రం,ట్రాక్ అభివృద్ధి కమిటీ సభ్యులు గా, ఖలీల్, నాళ్లలక్ష్మీనరసింహరావుముల్లంగి వెంకట్ రెడ్డిలతో పాటు 17 మందిని ఈ సి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఉత్తమ వాకర్స్ గా ఎండీ తజీమ్, శారద లను ఎన్నిక చేసి సన్మానించారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట, వెంటనే తరలించాలి

**- అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) కే, వీర బ్రహ్మచారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 16, (నిజం న్యూస్)మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామంలోని ఐకెపి, కంబాలపల్లి ప్రాథమిక, వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల లో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలు, ఇంకా రావాల్సి ఉన్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారము ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత కేంద్రాల నిర్వహకులను ఆయన ఆదేశించారు..ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, కేంద్రాల నిర్వహకులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా, వేగంగా పూర్తి చేయాలి



**- కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి.**

**- అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16,( నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సిగ్,కురవి,మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో సోమవారం సుడిగాలి పర్యటన చేశారుకురవి,మహబూబాబాద్ పట్టణం 11వ వార్డు, భవాని నగర్ కాలనీ, 16వ వార్డు, రామన్నపేట కాలనీ, మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడంజరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని, సిబ్బందిని ఆదేశించారు,సర్వే వివరాలను నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఇందిర ఇండ్ల సర్వే జరుగుతుందని అన్నారు,కురవి మండల కేంద్రం,మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు, ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు,మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు, పాఠశాలలో రుచికరమైన భోజనం అందించాలని, మంచి వాతావరణంలో విద్యబోధనలు అందించాలన్నారు, అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించాలని, గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు హెల్త్, పౌష్టిక ఆహారం అందించెందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు,మహబూబాబాద్ పట్టణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్ ను సందర్శించారు, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ ఉపేందర్, కురవీ ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్లు.. పోలీసు వేషాలు

**- నర్సింహులపేట ఏఎస్ఐ పేరుతో మోసం**

**- రూ.80 వేలు మోసపోయిన బాధితుడు**

నరసింహుల పేట 16(నిజం నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న శుక్రవారం నర్సింహులపేట ఎస్.బీ.ఐ మినీ బ్యాంకు యజమాని గూగులోతు రమేష్ కు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను నర్సింహులపేట ఏఎస్ఐ అని చెప్పి, మాటలు కలిపాడు. ఎస్ఐ కూతురు హాస్పిటల్ లో బాగాలేక చేర్పించారని రూ. 80 వేలు అర్జెంట్ అవసరం ఉన్నాయని, ఫోన్ పే చేస్తే క్యాష్ ఇస్తానని చెప్పి ఫోన్ పే చేయించుకున్నాడు. అనంతరం ఫోన్ స్విచాఫ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి, ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

# ప్రధానమంత్రి మోడీ స్పందించాలి




**- జాతీయ మహాసభలో ప్రసంగిస్తున్న యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 16 నిజం న్యూస్ యుఎస్ఎఫ్ఐ ప్రధమ జాతీయ మహాసభలు డిసెంబర్ 14 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు తొలిసారిగా జాతీయ మహాసభలో తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపునుండి ప్రసంగించడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రైవేటు యూనివర్సిటీల కు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ యూనివర్సిటీల్ని తీసుకురావాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని దేశంలో మెడికల్ కళాశాలలు ప్రత్యేకంగా కేటాయించాలని ఈ మహాసభలు కేంద్ర విశ్వవిద్యాలయాలు కు పెద్దపీట వేయాలని వారు మాట్లాడుతూ అనేక అంశాల పైన ప్రతి రాష్ట్రం నుంచి వచ్చినటువంటి డెలిగేట్స్ కు కేంద్ర ప్రభుత్వం ప్రవేటు విద్యాసంస్థల ను ప్రోత్సహించకుండా మన ఉద్యమాలు ఉండాలని ప్రభుత్వ విద్యా విద్యారంగాన్ని కాపాడడం కోసం ప్రతి పేద విద్యార్థికి విద్య అనేది అంగట్లో సరుకులాగా మారకుండా విద్య అనేది ప్రతి పేదవాడికి అందే విధంగా మన పోరాటం అన్ని రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా ఉండాలని వీరబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి మన సంఘ నాయకులు పేద విద్యార్థికి విద్య అనేది అందకపోతే మరెన్నో ఉద్యమాలకు సిద్ధము అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఆల్ ఇండియా కార్యదర్శి వివిధ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నాయకులు కార్మిక సంఘ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సిపిఐ జాతీయ నాయకులు ఎం సిపిఐ వివిధ రాష్ట్రాల నాయకులలు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి... పి ఎం టి ఏ




మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం న్యూస్) స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్లో పి ఎం టి ఏ సంఘం పిలుపుమేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఫ్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలు 010 ఎకౌంటు ద్వారా జీతాలు చెల్లించాలని, రెండవ దఫా లో నియామకమైన ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా పి ఎం టి ఏ వైస్ ప్రెసిడెంట్ పి .ఉపేందర్ మహిళా అధ్యక్షురాలు కీర్తన, సంఘ బాధ్యులు సంగీత, మరియు ప్రిన్సిపాల్ మరియు, అధ్యాపక బృందం పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# మహాదేవపూర్ మండలం వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 16 (నిజం చెపుతాం) మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.స్కూల్ విద్యార్థులు 29 మంది ప్రస్తుతం ఒకరే టీచర్, ఖాళీగా ఉన్న ఎస్జీటీ పోస్ట్ ను భర్తీ వెంటనే భర్తీ చేయాలి.. ఎస్ఎఫ్ఐ..ఎడపల్లి ప్రైమరీ స్కూల్ సమస్యల పైన మహదేవపూర్ మండల్ ఎంఈఓ కి వినతి...ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్మహదేవపూర్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం రోజు మహాదేవపూర్ మండల ఎంఈఓ కి ఎడపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ... మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ కు సంబంధించి విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఎదురవుతుందని, వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రైమరీ స్కూల్ కి సంబంధించి అందులో చదువుతున్నటువంటి విద్యార్థులు మొత్తం మంది 29 మంది విద్యార్థులు ఉన్నారు, కానీ వారికి ప్రస్తుతం ఒకరే టీచర్ బోధిస్తున్నారు. ఎడపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ కు సంబంధించి, అక్కడ మూడు పోస్టులు ఉండాలి. అందులో ఒకటి ఎల్ ఎఫ్ ఎల్.. దాంతోపాటు ఎస్ జి టి పోస్టులు రెండు ఉండాలి, కానీ ఆ స్కూల్లో రెండు పోస్టులు మాత్రమే ఉన్నాయి. అందులో ఒకరు గత నాలుగు నెలల కాలంగ, మెటర్నటి లీవ్ కింద ఉండడం జరిగింది.. అందువల్ల అక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు ప్రస్తుతం ఒకరే విద్యను అందించే పరిస్థితి ఉంది.. తక్షణమే స్కూలు సమస్యలకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఖాళీగా ఉన్నా ఎస్జిటి పోస్టును వెంటనే భర్తీ చేయాలని ..అదేవిధంగా విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, స్కూల్ సమస్యల పైన ఈరోజు మహదేవపూర్ మండల్ ఎంఈఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల కమిటీ సభ్యులు రామ్ చరణ్, సుందర్ రాజ్, మహదేవపూర్ మండల్ గర్ల్స్ హైస్కూల్ ఎస్ఎఫ్ఐ కమిటీ స్కూల్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...





## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



బయ్యారం:డిసెంబర్. 16. (నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని కొత్తపేట ఎస్సి కాలనీ కి చెందిన కడారి రాకేష్ కు సిఎమ్ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా 9,500,గంధంపల్లి బీసీ కాలనీ చెందిన పల్లెపర్తి లక్ష్మి16,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారం అందిస్తున్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సొసైటీ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భుఖ్యప్రవీణ్ నాయక్ ఇద్దరు కలిసి 26,000 రూపాయల చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాధితులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీస్ గంగావతి గోపాల్,బొమ్మకంటి రాంబాబు,బోడ సాయిక్రిష్ణ,కొల్లిపాక రవి,పుల్లూరి బాలరాజు, ధారా రఘుపతి,ఉల్లోజు సైదులు,మాచర్ల సుక్కయ్య,మరికంటి శ్రీను,గుగులోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారుమడులు పరిశీలన వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట డిసెంబర్ 16(నిజం చెపుతాం) నరసింహుల పేట మండలంలో పిచ్చిరం తండా, పూసల తండా మరియు అజ్మీరా తండా లోని వరి నారుమడులను పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా రైతన్నలకు జాగ్రత్తలు వివరించడం జరిగింది. యాసంగిలో చలి ప్రభావం వలన నారుమడులలో నారు సరిగా ఎదగకపోవడం, ఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడం, అక్కడక్కడ నారు చనిపోవడం వంటివి జరుగుతుంటాయి ,కావున రైతులు యాసంగిలో కొన్ని మెలకువలను పాటించి నారుమడిని సంరక్షించుకోవాలి. ముఖ్యంగా సాయంత్రం వేళలో నారుమడిలోని నీటిని తీసేసి ఉదయం వెచ్చని నీటిని పెడుతుండాలి, చలి తీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలను అమర్చి పలుచటి ప్లాస్టిక్ షీట్ ను లేదా కల్లాలపై కప్పే పట్టాలను కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి. యాసంగిలో జింకు లోపం కూడా ఉండే అవకాశం ఉన్నందున జింకు సల్ఫేటు లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని, నారుమడి ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వాడేటప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజం మరియు మాన్కొజెబ్ మందులు కలిపి పిచికారి చేయాలి.ముఖ్యంగా కాండం తొలిచే పురుగు బారిన పడకుండా ఉండడానికి ఎకరానికి సరిపడా నారుమడికి ఒక కిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు తప్పనిసరిగా వినియోగించాలనీ , మరల నాట్లు వేసిన 15 నుండి 20 రోజుల సమయంలో ఎకరానికి 10 కేజీల చొప్పున కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను తప్పనిసరిగా వాడటం వల్ల కాండం తొలుచు పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.చలి తీవ్రత అధికమైనప్పుడు అగ్గి తెగులు ఆశించే అవకాశం కూడా ఉన్నందున ముందు జాగ్రత్తగా ట్రైట్కసైక్లోజోల్ లీటర్ నీటికి 0.6 గ్రాములను కలిపి పిచికారి చేయాలి. ఈ విధమైన సస్యరక్షణ చర్యలను పాటించడం వల్ల చలి తీవ్రత నుండి వరి నారుమడిని సంరక్షించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రైతులు శంకర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 16(నిజం చెపుతాము )జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెంవీరేందర్ రెడ్డి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశము జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి సమీక్షంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కోసం నూతన మండలాల ఎన్నికల విషయం మరియు హైకోర్టు సుప్రీంకోర్టు సమాచార పరిరక్షణ కమిటీ వేసిన లేఖలు అనుకూలంగా వచ్చిన లేఖల విషయం గురించి కిందిస్థాయి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ తప్పుడు ధ్రువ పత్రాలను సమాచారం అందిస్తున్న వారిపై ఆయా సెక్షన్ నెంబర్లను అనుసరించి వారిపై పోలీస్ కంప్లైంట్ పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర గవర్నమెంటు వెంటనే స్పందించి సమాచార హక్కు చట్టం కమిషన్ నియమించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ ఇన్చార్జ్ పూర్ణ కుమార్, వరంగల్ యూత్ కన్వీనర్ సాదా బోయిన రాజు, న్యాయవాది మహమ్మద్ రహీముద్దీన్, వరంగల్ ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ కుస సుదర్శన్, వర్ధన్నపేట ఇంచార్జ్ నాగరాజు, నర్సంపేట ఇంచార్జ్ జాటో యాకుబ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు చెలుకల పెళ్లి రాజు ప్రధాన కార్యదర్శి గూగులోత్ అమ్రు నాయక్,దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ మండల ఉపాధ్యక్షుడు మనుబోతుల శివకుమార్ నర్సంపేట మీడియా ఇంచార్జ్ మాదారపు శ్రీనివాస్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ , ఉపాధ్యక్షుడు పుట్ట సురేష్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ ప్రధాన కార్యదర్శి బానోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ను కలిసిన గంధం సుమన్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం) హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎన్ ప్రితమ్ తెలంగాణ రాష్ట్రం దళిత ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు.అదేవిధంగా కార్పొరేషన్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి,గంధం సుమన్ మాట్లాడుతూ దళితులకు కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ పేద వర్గాలకు అండగా నిలవాలని కోరడం జరిగింది. తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ.

# ప్రజా ప్రభుత్వం సహకరించి వెల్టూరు గ్రామానికి ఎస్సి రిజర్వేషన్ కల్పించాలి

పెద్దమందడి మండల రిపోర్టర్ నవంబర్ 16 ( నిజం చెపుతాం ) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామపంచాయతీ నుండి దాదాపు 1954వ సంవత్సరం నుండి నేటి వరకు 70 సంత్సరాలు ఎస్సి రిజర్వేషన్ కల్పించడం లేదని ప్రస్తుతం కొనసాగుతున్న (ప్రజా ప్రభుత్వం) కాంగ్రెస్ పార్టీ వెల్టూరు గ్రామపంచాయతీకి 2025 సంవత్సరంలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని సోమవారం రోజు పెద్దమందడి మండల తాసిల్దార్ సరస్వతి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్టూరు గ్రామ జిల్లా దళిత నాయకుడు డి ఎస్ మహేష్ మాట్లాడుతూ... వెల్టూరు గ్రామపంచాయతీలో దాదాపు 100 కుటుంబాలు 500 ఓటర్ల జాబితా కలిగిన ఎస్సీలకు 1954 నుండి నేటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలిచేందుకు ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ పార్టీ) గుర్తించి వెల్టూరు గ్రామపంచాయతీ పంచాయతీ ఎన్నికలలో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలని




వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలలో భాగంగా రిజర్వేషన్ అనేది రొటేషన్ రాజ్యాంగం ప్రకారం 25 సంత్సరాలకు ఒకసారి మార్పు జరగాలి. కానీ 70 సంత్సరాల నుండి ఒకసారి కూడా ఎస్ సి లకు రిజర్వేషన్ జరగలేదు. ఒక గ్రామంలో రెండు కుటుంబాలు ఉన్న రిజర్వేషన్ అనేది ఇవ్వాలి కానీ దాదాపు 100 కుటుంబాలు అంటే 500 ఓటర్లు జనాభా కలిగిన ఎస్సీలు వెల్టూరు గ్రామపంచాయతీలో ఉన్నారు. అయినా కూడా కొంతమంది ఆనాటి ఉమ్మడి జిల్లా మండల అధికారుల స్వార్థంతో కొంతమంది రాజకీయ నాయకుల వత్తిడితో రిజర్వేషన్లు చేయకుండా ఎక్కువగా జనరల్ లేదా బీసీ రిజర్వేషన్ చేస్తున్నారని వారు తెలిపారు. 2025 సంస్థగత ఎన్నికలలో ఎస్సీ జనరల్ కు అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలని వారు వేడుకున్నారు. ఇదివరకు వనపర్తి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే నేడు పెద్దమందడి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. తర్వాత రాష్ట్ర కమిషన్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని వారు పత్రిక ముకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ మహేష్ గుండెల ఆంజనేయులు ఎర్రుల రాములు నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

### .- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం)ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తుంది.సోమవారం ఉదయం అదనపు కలక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. పకడ్బందీగా సర్వే నిర్వహించడంతో పాటు సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో 750 కన్నా ఎక్కువ ఇళ్ళు ఉంటే మరో లాగిన్ సృష్టించి మరొకరికి సర్వే బాధ్యతలు అప్పగించాలని సూచించారు.ఉదయం పెద్దగూడెం, పెద్దగూడెం తాండాలో సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ సాయంత్రం వనపర్తి మున్సిపాలిటీలోని బ్రహ్మం విధి, కొత్తకోట మున్సిపాలిటీలో సర్వేను పరిశీలించారు.

# ఇండ్ల సర్వే గురించి దరఖాస్తు దారులకు సమాచారం ఇవ్వాలి

### - అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం)ప్రజాపాలన ద్వారా ఇళ్ళు లేని వారు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను గ్రామాల్లో, మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి సర్వే చేస్తున్నప్పుడు దరఖాస్తుదారులను ముందురోజు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి అన్ని డాక్యుమెంట్లు సిద్ధంగా పెట్టుకోవాలని సూచించాలని ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓ లు, ఎంపీఓ లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే పై పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం ఉన్న ఇంటి ఫోటో తీసుకోవాలని అది కాంక్రీట్ స్లాబ్ ఉందా పెంకుటిల్లు ఉందా అనేది ఫోటోలో కనిపించాలి అన్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకునే నాటికి ఇప్పటుడు అద్దె ఇల్లు మారి ఉంటే ప్రస్తుతం ఉన్న ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ఒకవేళ వేరే ప్రాంతంలో వలస వెళ్లి ఉంటే ఫోన్ చేసి పిలిపించాలని తెలిపారు. దరఖాస్తుదారునికి ఇల్లు కట్టుకోడానికి ఖాళీ స్థలం ఉందా ఉంటే అందుకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ లు రోజుకు 5 శాతం దరఖాస్తులు విధిగా పరిశీలించాలని సూచించారు.ఒక గ్రామంలో 750 కంటే ఎక్కువ దరఖాస్తులు ఉంటే అదనంగా మరో లాగిన్ తీసుకోవాలని సూచించారు.ప్రజాపాలన ద్వారా వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోరుచు 142,075 మంది దరఖాస్తులు చేసుకోగా ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు 390 మందికి లాగిన్ ఇవ్వడం జరిగింది. ఒక్కొక్కరు రోజుకు కనీసం 25 ఇళ్ళు సర్వే చేయాలని సూచించారు. అవసరమైతే మరిన్ని లాగిన్ ఇస్తామని అదనపు కలక్టర్ తెలియజేశారు.జడ్పి సీఈఓ యాదయ్య, డియల్పిఓ రఘునాథ్, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం

### - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం)తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో రెండవ రోజు సోమవారం ఉదయం పెపర్ 3, మధ్యాహ్నం పేపర్ 4 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు ఉదయం వనపర్తి పట్టణంలోని చాణక్య హైస్కూల్ సెంటర్ కోడ్ 4109, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెంటర్ కోడ్ నెంబర్ 4110 ను సందర్శించి పరిశీలించగా మధ్యాహ్నం పరీక్షలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ కొత్తకోట మున్సిపాలిటీలోని ఉషోదయ టాలెంట్ స్కూల్ లో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలను పరిశీలించారు.సోమవారం జిల్లాలోని 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8569 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్-3 కు ఉదయం 4329 మంది హాజరయ్యారు. 4240 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఉదయం 50.52 హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరిగిన నాల్గవ పేపరుకు 4288 మంది అభ్యర్థులు హాజరు కాగా 4281 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు.రెండు రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐజి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం) 31 కేంద్రాల్లో 2వ రోజు ప్రశాంత వాతావరణంలో గ్రూప్-2 పరీక్షలు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు. సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు.2వ రోజు గ్రూప్ -2 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్,చౌహన్ ఐపీఎస్ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి పరిశీలించారు.పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను పర్యావేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని డిఐజి సూచించారు.డిఐజి తో పాటు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, క్రిష్ణ,తదితరులు ఉన్నారు.

## శ్రీ మల్లిఖార్జున డిజిటల్ సర్వీసెస్ ను ప్రారంభించిన తహసిల్దార్



ఇల్లంతకుంట డిసెంబర్ 16(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగాప్రజాపక్షం రిపోర్టర్ వడ్డిక అనిల్ రెడ్డి యొక్క శ్రీ మల్లిఖార్జున డిజిటల్ సర్వీసెస్ షాప్ ని ప్రారంభించిన తహశీల్దార్ ఏంఏ ఫారూఖ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోలాపురం మహేష్, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్,గుర్రాల మోహన్ ,పైడి రాజు,న్యాలం చందు, కృష్ణకాంత్ ,మహేష్, గిర్దావర్ షఫీయుద్దీన్,విఆర్ఓ సింగారెడ్డి,జమాల్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు సర్వే లో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కాళీమాత ఏరియాలో మున్సిపాలిటీ అధికారులు ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేస్తూ వారి కుటుంబ వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ లో కుటుంబ డేటా మరియు ఫోటోలు ఎంట్రీ చేసి వారి సమక్షంలోనే యాప్ లో ఎంట్రీ చేయడం జరుగుతుందని తెలియజేశారు ప్రతి పేద కుటుంబానికి ఈ సర్వే ద్వారా ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు ఈ యొక్కకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీను , ఝాన్సీఇందిరమ్మ కమిటీ సభ్యులు నేల కుమారస్వామి,కర్రీ నగేష్ నాయుడు, సురేష్, లత, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పారావు,గణేష్,చలముత్తు

## మాలాధారులకు సామూహికంగా ఇరుముడి కట్టిన భద్రయ్య గురుస్వామి

**- గురుస్వాములు సత్యనారాయణ సైదులు లక్ష్మణ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజంచెపుతాం)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు స్వాత్వికాహారం తీసుకుంటూ, ఏకభుక్తా భోజనం చేస్తూ కఠిననియమాలను పాటించి దీక్ష కాలం పూర్తి చేసిన స్వాములకు భద్రయ్య గురుస్వామి సోమవారం సామూహికంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అశ్వాపురం మండలం పరిధిలోని సీతారామపురం శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో భద్రయ్య గురుస్వామి అయ్యప్ప మాల ధరించిన 17 మంది స్వాములకు ఇరుముడి కడుతుంటే స్వామియే శరణం అంటూ .అయ్యప్ప శరణాలతో ఆలయం ప్రతిధ్వనించింది. మునుపు ఎన్నడు లేని విధంగా అవే ఆంజనేయస్వామి ఆలయంలో జన జాతర తలపించి అయ్యప్ప శరణాలతో మారుమ్రోగింది. అనంతరం మాలాధారులకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలు స్వాములు, భక్తులు స్వీకరించారు. ముందుగా ఆంజనేయ స్వామి పీఠంలో నిత్య పూజలో భాగంగా గణపతి, సుబ్రమణ్యం, నెయ్యాభిషేక ప్రియుడు నారికెళ్లస్వాములకు అష్టోత్తర నామాలతో గురుస్వామి సత్యనారాయణ సైదులు లక్ష్మణ్ గురుస్వామి భద్రయ్యతో పూజలు ఇరుముడి కార్యక్రమం చేయించారు. కఠిన నియమాలను ఆచరించి (41 రోజులు) మండల దీక్ష కాలం పూర్తి చేసిన మాలాధారులు అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన అభిషేక ప్రియుడికి ఇరుముడి నెయ్యి సమర్పించేందుకు వివిధ వాహనాల్లో శబరిమలై బయలుదేరారు. ఇరుముడి కార్యక్రమానికి సీతారాంపురం గ్రామ ప్రజలు వారిని శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికే ఘనంగా వారికి పూలమాలలతో సత్కరించి పంపించారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న అక్కినపల్లి సైదులు నారాయణ శ్రీను నవీన్ సత్యనారాయణ దొడ్డ రమేష్ సందీప్ మధు మాధవరావు నరేష్ కందుల వెంకన్న బాబురావు మరియువారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగొమ్మూరు శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఘనంగా ఇరుముడి ధారణ!



భద్రాచలం డిసెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడుమండలం,సారపాక,తాళ్లగొమ్మూరులో వేంచేసి ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి ధారణ ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం విశేష సంఖ్యలో అయ్యప్ప స్వాములు ఈ దేవాలయంలో ఇరుముడి ధరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం కూడా గురు స్వామి ఆధ్వర్యంలో మాల ధారణను అయ్యప్ప స్వాములు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో, స్వామియే శరణం అయ్యప్ప శరణు ఘోషతో మాల ధారణ గావించారు.ఈ కార్యక్రమంలో సారపాకకు చెందిన ముర్వా వెంకటేశ్వరరావు స్వామి, ఇతర అయ్యప్ప స్వాములు, భక్తులు, బంధుమిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలి

**- ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు .**

బోనకల్: డిసెంబర్ 16. నిజం చెపుతాం:ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నిలుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏఐకేఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తో కలిసి ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి దశలవారీగా కొంతమందికి రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశారని అన్నారు. జిల్లాలో ఇంకా అనేక మందికి రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్నా మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఎదురు చూసిన రైతులు నిరాశ చెందుతున్నారని, వివిధ కారణాల చేత అనేక మందికి రుణమాఫీ అందలేదని వాపోయారు. రూ.2లక్షలు పైన ఉన్న వారికి రుణమాఫీ పై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టత లేదని, జిల్లాలో ఇంకా సుమారు లక్షమందికి పైగా రుణమాఫీ కావలసి ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తాము కూడా కారణమని ఇదే సమయంలో రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోరాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి సహాయం క్రింద ఇచ్చే ఎకరానికి ఒక పంటకు రూ.7500/-లు ఖరీఫ్ పూర్తయి, రబీ ప్రారంభయినా ఇప్పటివరకు రైతుభరోసా ప్రభుత్వం అందించలేదని అన్నారు. తక్షణమే 15వేల రూపాయల రైతు భరోసాను మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరుతులు లేకుండా అందరికీ రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. ప్రస్తుతం మొక్కజొన్నకు నీరు కావలసిన సమయంలో వారబంధి పెడుతున్నారని నాగార్జునసాగర్ లో పుష్కలంగా నీరునందున వారబంధిని తొలగించి నిరాటకంగా నీటినందించాలన్నారు. కొంతమంది బ్యాంకు మేనేజర్లు రైతులకు ఫోన్లు చేసి రెన్యువల్ చేయించుకోవాలని ఇబ్బంది పెడుతున్నట్లు వారి ఈ సందర్భంగా వెల్లడించారు. చనిపోయిన రైతుల కుటుంబ సభ్యుల వద్ద నుండి లోను రికవరీ చేయాలని కొంతమంది బ్యాంకు మేనేజర్లు ఫోన్లు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ




సమస్యల పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలోని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల సమితి సభ్యులు గుడిదే కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చావా నాగయ్య, గుంపుల జయరాజు , కొంగర భాస్కరరావు, రైతులు గొల్లపల్లి కృష్ణారావు, నాగులు మీరా, షేక్ సోంద్ తదితరులు పాల్గొన్నారు..

## ఆదివాసులకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వండి..

**- దశల వారి పోరాటాలకు వెనకాడ బోము...**

**- సిపిఐ( ఎం )రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

చర్ల డిసెంబర్16 (నిజం న్యూస్ )మండల వ్యాప్తంగా ఉన్న 22 ఆదివాసీ గ్రామాల గిరిజనులకు షెడ్యూల్ తెగల కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలని లేకపోతే దశల వారి పోరాటాలకు వెనకాడబోమని సి పి ఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి. శ్రీనివాస్ కు 22 గ్రామాల ఆదివాసులతో కలిసి మెమొరండం అందించి ఆయన మాట్లాడారు. ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీలకు ఓటు హక్కు కల్పించి తమ ఓట్లను సద్వినియోగపరుచుకునే రాజకీయ నాయకులకు, విద్యా వైద్యం తాగు సాగునీరు అందించే అధికారులు ఆదివాసీల బతుకు భవిష్యత్తు కొరకు తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోవట్లేదని ఆయన విమర్శించారు- అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్య వరకు చదువుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సదువుల కోసం వెళ్లేందుకు అవసరమైన షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో అటు ప్రభుత్వం ఇటు ప్రభుత్వ అధికారులు, పాలకులు ఇష్టానికి ప్రవర్తించడం వలన ఆ ఆదివాసీల భవితవ్యం అగమ్యగోచరంగా ఉందని ఇప్పటికే ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా స్థిరపడాల్సిన సమయంలో షెడ్యూల్ తెగ కుల ధృవీకరణ పత్రాలు లేకపోవడం వలన ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మారుతున్నారని మచ్చ మండిపడ్డారు. 50 సంవత్సరాలకు పైగా పడి జీవనం సాగిస్తున్న ఈ గిరిజనులను వలసవాదులని ఎక్కడి నుంచో వచ్చారని వీరి వలన రాష్ట్రానికి ముప్పు పొంచి ఉందని గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా నిలుపుదల చేసిందని అవివేకంగా ప్రవర్తించిన కేసీఆర్ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని ముందు ముందు అదే కోణంలో ఆలోచిస్తే ఏ ప్రభుత్వానికైనా ఈ ఆదివాసీలు బుద్ధి చెప్పక తప్పదని ఆయన జోష్యం చెప్పారు. ఇకనైనా కలెక్టర్ స్థాయి అధికారులు ఆదివాసీలపై దృష్టి సారించి షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేకపోతే 22 గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేయడం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుకంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ, ఆదివాసీ యువత మడకం చందు, ఉంగయ్య, జోగయ్య, గంగయ్య, రవ్వ సురేందర్ ,కారం రాజు, మడకం సోను, పద్దం జోగయ్య, తెల్లం దాదయ్య, మడకం లక్ష్మయ్య , పోడియం బన్నీ, కట్టం లక్ష్మయ్య ,మడవి సత్యం రావు పోడియం బాబురావు, దేవయ్య, కుంజం మంగయ్య, తోపాటు పెద్ద ఎత్తున ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- ఐటీడీఏ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంసింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో అధికారులకు హెచ్ డేవిడ్ రాజు సహాయ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాలు అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ ఎక్సప్లోజివ్స్ మరియు ఇతర సింగరేణి సివిల్ మరియు పర్చేస్ విభాగపు పనులలో పలు ఖాళీలు ఉన్నాయి. అయితే కాంట్రాక్టర్లు అట్టి పనులను గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ పనులలో కాంట్రాక్టర్ అమ్ముకున్న విషయాన్ని సాక్షాధారాలతో సహా నిరూపించాను. దయచేసి ఎస్ఎంఎస్ ప్లాంట్, ఇన్ చార్జ్ నరసింహస్వామి,ఓసి-2 ఆయిల్ బ్యారెల్స్ లోడింగ్ అన్ లోడింగ్ (కాంట్రాక్టర్ మునిగల రమేష్ బాబు) మరియు ఇతర పనులలో మణుగూరు ఓసి ప్రభావిత గ్రామమైన తిర్లాపురం గ్రామ నిరుద్యోగులకు తొలి ప్రాధాన్యతగా కొత్త మల్లేపల్లి, న్యూ ఎగ్గడి గూడెం, అయోధ్య నగర్, కొత్త కొమ్ముగూడెం, కొత్త కొండాపురం, కొత్త పద్మ గూడెం, మదీనా నగర్, రైల్వే స్టేషన్ బీసీ కాలనీ, జయశంకర్ నగర్, కెసిఆర్ నగర్ గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించే విధంగా మరియు పైన తెలిపిన పిడిఎఫ్ లతోపాటు పి ఏ పి లు మరియు సింగరేణి కార్మికుల వారసులు స్థానికులకు ఓబి కంపెనీలలో (దుర్గా మరియు మహాలక్ష్మి) 80% ఉపాధి కల్పించే విధంగా తమరు న్యాయం చేయాలని కోరుతున్నాను. అలాగే సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో డబ్బులు కట్టి నష్టపోయిన నలుగురు



నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించాలని అధికారులను వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..

**- డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగులు వేసిన అవి ముమ్మాటికి కేసీఆర్ నిర్మించిన ఇల్లులే**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన వినతిపత్రం సమర్పణ..**

**భద్రాచలం డిసెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి**

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డిఓ దామోదర్ రావు కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో 20 వార్డులలో అనేకమంది పేదలు నివసిస్తున్నారని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుపేదలను గుర్తించి నిష్పక్షపాతంగా సర్వే జరగాలని నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్లుగా ఇల్లు లేకుండా అద్దె ఇళ్లల్లో దినసరి కూలీలుగా నివాసం ఉంటూ కాలం వెళ్లదీస్తున్న నిజమైన పేదలకు న్యాయం జరిగినప్పుడే ప్రజాపాలన అంటారని అన్నారు.భద్రాచలం పట్టణంలో వరద బాధితులకు కరకట్ట నిర్వాసితులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లతో పాటు అట్టి నిర్వాసితులకు నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని అన్నారు.చాలామంది నిర్వాసితులు సొంత ఇంటిని వదులుకొని వేరే దగ్గరకి వెళ్లే పరిస్థితి లేదని వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసిన అవి ముమ్మాటికి కేసీఆర్ నిర్మించిన ఇల్లేనని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం గ్రామపంచాయతీ ప్రజలందరికీ చాటింపు వేసి గ్రామసభనిర్వహించి.లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులు గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్. భారాస మండల నాయకులు అంబటి కర్ర కృష్ణ,గుంజా ఏడుకొండలు,గుంజ బాబు,బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాపుల సూరిబాబు,బద్ది బాబి ,మురాల డానియల్ ప్రదీప్ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, విద్యార్థి విభాగం నాయకులు కీసర యువరాజు.రాసాల శివ, కార్మిక





విభాగం నాయకులు చిట్టి మల్ల అనిల్ కుమార్ ,మహిళా విభాగం నాయకులుకావూరిసీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక ,తెల్లం రాణి, బాడిస నాగరాజు, స్రవంతి తదితరులు ఉన్నారు.

## వేల టన్నులఎర్రచందనపు చెక్కల్ని దేశం దాటించుటకు పుష్ప2 సినిమా ఇచ్చే సందేశం

**- సినిమాల ద్వారా ప్రజలకు ఎటువంటి సందేశాలు ఇస్తున్నారు**

**టికెట్ల రేట్లు పెంచుకోవడం వల్ల మొదటి వారం రోజులు ఆ హీరో అభిమానులే చూస్తారు వారి నుంచే ఎక్కువ డబ్బులు హీరోలు తీసుకునేది.**

డిసెంబర్ 26 ( నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఒక సినిమా హీరో పట్ల నీకున్న పిచ్చినీ తల్లిని బలిగొందిరెండు వారాలుగా నిన్నిలా మృత్యు కుహరంలో ఉంచిందినువ్వు ప్రాణాలతో బయటపడతావని గానీ, ఒకవేళ బయటపడినా ఆరోగ్యంతో,అన్ని అవయవాలు మామూలుగా పని చేస్తూ నువు మనిషివౌతావని కానీ నీకు చికిత్స అందిస్తున్న ఖరీదైన డాక్టర్లు కూడా భరోసా ఇవ్వలేకున్నారు నీ పట్ల ఒక నిట్టూర్పును విడిచే ఖాళీ సమయంఈ సంఘంలో మాతో సహా ఎవరికీ లేదు నీలాంటి సినిమా పిచ్చోళ్ళు, అభిమానులు వెర్రి ఎత్తినట్టు అక్కడ పోగుపడి పోవడానికి కారణమైన దైవాంశ సంభూతుడు అదే నీ హీరో ఈ కారణంగా (అతనే ప్రత్యక్షంగా మీ కుటుంబం ఈ స్థితికి కారణమని ఎవరు అనలేం,అది వేరే సంగతి) ఒకరోజుఅరెస్ట్ అయితే, అతను రిమాండ్ కువెళితే ఆ ఒక్క రోజు అందునా ఆ కొద్ది గంటలు అతను ఆ జైలు గోడల మధ్య ఎలా కాలం గడపగలడోనని నిఖిల లోకం తలడిల్లిపోయిందిఅంతెందుకు నీ తండ్రి కూడా అతని మీద పెట్టిన కేసులు వాపసు తీసుకుంటానని(చట్టపరంగా ఆ సాంకేతిక విషయాలు వేరే) టీవీ గొట్టాల ముందు నిలువెల్లా నీరైపోయి ఆవేదన చెందాడు నీ హీరో తాలూకు మామ మెగాస్టార్ చిరంజీవి ఎక్కడో తన షూటింగునురద్దు చేసుకుని హుటాహుటిన ఇంటికి చేరుకున్నాడు మేనల్లుడుని ఆగమేఘాల మీద ఎలా విడిపించుకు తేవాలా అని ఆగమైపోయాడుఅతని తల్లి అయితే ఆ కొద్దిగంటల ఆలస్యానికే పాపం తలడిల్లిపోయింది తండ్రి నిజంగా అంతటి మహానటుడికి తండ్రిననిపించాడు ఏ ఇబ్బంది జరగదు, ఏదో ఒక పూట కొద్దిపాటి అసౌకర్యం తప్పఅనే భరోసా ఉన్నప్పటికీ వాళ్లంతా ఎంత చలించిపోయారో చలించి పోయినట్టు టీవీ తెరల ముందు కనబడ్డారో లోకానికి అగుపించింది కె రాఘవేంద్రరావు ప్రభృత మహాదర్శకులు,స్టార్లు,సూపర్ స్టార్లు,ప్రిన్సులతో సహా నీహీరో ఇంటి ముందు క్యూ కట్టేశారు అతనుఎన్ని వేల టన్నుల ఎర్రచందనపు చెక్కల్ని తరలించుకుపోయినా కూడా పోలీసులకు చిక్కడనే భరోసా ఉన్నప్పటికీ ఆంధ్ర,తెలంగాణ లోని పార్టీల అధినేతలంతా తమ అకౌంట్లను ఖాళీ లేకుండా నింపేశారు మ ఆగ్రహాలతో అతనికి కలిగిన అసౌకర్యానికి అదీ ఒక సెలబ్రిటీ జీవితానికి, వాళ్ల కోసం పడిచచ్చే సామాన్య కీటకాల వంటి సాధారణ మానవ జీవితాలకి ఉన్న తేడా మొదటి వారం రోజులు సినిమా టికెట్లు రేట్లు పెంచుకునే వెసులుబాటును ప్రభుత్వాలు అదేదో



పవిత్ర కార్యంగా భావించి చేస్తున్నాయి మొదటి వారం రోజులు ఆ హీరో అభిమానులే చూస్తారు అంటే వారి దగ్గర నుంచి ఎక్కువ సొమ్ము వసూలు చేస్తున్నారు ఈ సినిమా ఇండస్ట్రీ అంటేనే వాటి పాలిత ప్రజ ఎంత నికృష్టమైందో చెప్పకనే చెబుతుందిఅతను ఈ ప్రాణ నష్టానికి ప్రత్యక్షంగా కారకుడా కాదా అనేది ఎడ తెగని చర్చకానీ అతనికి కలిగిన అంతటి విఐపి అసౌకర్యానికి ప్రపంచం అంతా నీళ్లు తాగడం మానేసింది చూడండి అదీ ఇక్కడ సమాజ బానిసత్వపు ఛాయకానీ నీ ఫోటో కూడా చనిపోయిన మీ అమ్మ ఫోటోఎవ్వరికీ తెలీదు అసలు ఆ సినిమా లీజుకు అనుమతి ఎలా ఇస్తారు ప్రపంచంలోనే అరుదుగా లభించే మనదేశ సంపదను స్మగ్లింగ్ చేస్తూ ఇతర దేశాలకు అమ్ముటకు ప్రభుత్వానికి సవాల్ చేసి మెసేజ్ ఉన్న ఆ సినిమాకు అనుమతి ఎలా ఇస్తారు ఏమి తెలియని చాలామందికి దొంగతనం ఎలా చేయాలో నేర్పించి సినిమాల ద్వారా సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు సినిమా నటులు భారీగా సినిమా టికెట్ల ధరలు పెంచమని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు కానీ ఈ ప్రభుత్వాలు మన హిందూ సాంప్రదాయాన్ని జాతి వివక్షతను సంఘంలో ఎన్నో రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయి మూఢనమ్మకాలతో ఇంకా ముందుకు పోలేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి డ్రగ్స్ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ తమ వంతు బాధ్యత నెరవేర్చాలని ఏ రాష్ట్ర ప్రభుత్వము నాయకులు వారికి చెప్పిన సందర్భాలే లేవు

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వర్తింపజేయాలి



## - మంగీలాల్ నాయక్

డిసెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిజూలూరుపాడుప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా ఈరోజు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి తో సమావేశమైన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే గురించి ఆరా తీశారు అదేవిధంగా అర్హులైన అతి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వర్తింపజేయాలని,ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని తెలియజేస్తూ ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజల రాజ్యమని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ,బానోత్ వెంకట్ రామ్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా లేళ్ల వెంకటరెడ్డి హాజరు



డిసెంబర్ 16 నిజం చెపుతాం వైరా ప్రతినిధిఈరోజు వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల పడమటి నర్సాపురం గ్రామం లో పాస్టర్ (శ్రీకాంత్) నూతనగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి మరియు వెంగనపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదరావు వారి ఇరువురికి శాలువాతో పాస్టర్లు సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో లేళ్ల గోపాల్ రెడ్డి,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,మాడుగుల నాగరాజు,తదితరులు పెద్దలు పాస్టర్లు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు



డిసెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడుమండలం లో కిడ్నీ వ్యాధిన పడి అధిక సంఖ్యలో డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని జిల్లా కేంద్రంలో కొత్తగూడెం వెళితే బెడ్లు ఖాళీగా లేవని ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని డయాలసిస్ బాధితులు ఇబ్బందులు పడుతున్నా ఎవరు స్పందించడం లేదని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, విమర్శించారు జూలూరుపాడ్ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లు మండల వ్యాప్తంగా అనంతారం మరియు కాకర్ల లో అధికంగా ఉన్నారని,సరైన సమయంలో డయాలసిస్ అందక అనంతరం గ్రామంలో ఇద్దరు చనిపోవడం జరిగిందని,ఆ గ్రామంలో కిడ్నీ వ్యాధిన పడిన బాధితులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారిని పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ కేంద్రం కోసం స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ కృషి చేయాలని ఈ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లను సకాలంలో వైద్యం అందించాలని కోరారు.

# కార్మిక రత్న జాతీయ అవార్డు అందుకున్న రాసూరి శంకర్

భద్రాచలం డిసెంబర్ 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీకి చెందిన సింగరేణి కార్మిక నేత ఆల్ ఇండియా ఎస్ సి ,ఎస్ టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సింగరేణి బ్రాంచ్ అధ్యక్షులు రాసూరి శంకర్ కు బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ వారు అత్యంత ప్రతిష్టాత్మక కార్మిక రత్న జాతీయ అవార్డును దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ భవన్ లో దివంగత నేత బహుజన సమాజ్ పార్టీ జాతీయ నాయకులు కాన్షీ రామ్ సోదరీమణి బీబీ స్వరణ్ కౌర్ జీ, ఢిల్లీ శాసనసభ్యులు వికేష్ రవిజీ, మున్వీర్ సింగ్ పర్చా ల చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేయటంతో పాటు శాలువాతో ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు, సామాజిక కార్యకర్తలకు , రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ ఐదవ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ కు దేశవ్యాప్తంగా ఇరవై ఏడు రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి కార్మిక నేత రాసూరి శంకర్ కార్మిక వర్గానికి చేస్తున్న నిస్వార్ధ సేవలను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మక కార్మిక రత్న జాతీయ అవార్డును ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ఓబి వర్కర్లకు శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.అవార్డు గ్రహీత రాసూర్ శంకర్ కి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి వర్కర్లకు మరింత చేరువయ్యే విధంగా తన సేవలను మరింత విస్తృతపరిచే విధంగా వారి హక్కుల సాధనకై తన టీం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. అవార్డును తన అమ్మానాన్నలకు అంకితం ఇస్తున్నట్లుగా శంకర్ తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయ అవార్డుతో తనను సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ సంస్థకు జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ కి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాసూరి శంకర్ కి కార్మిక రత్న జాతీయ అవార్డు అందజేయటం పట్ల చరవాణిలో శంకర్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు ఈ అవార్డు అందజేసిన కార్యక్రమంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్.యుసుబ్రమణియన్ ,తెలంగాణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి శంకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు.. జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది..

## - ఏడుగురు మావోయిస్టు సభ్యులు లొంగుబాటు..
## - రివార్డు నగదు చెక్కులు పంపిణి..




చర్ల డిసెంబర్ 16 (నిజం న్యూస్ ) నిషేధిత సిపిఐ మావోయినిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులకు ఎల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు నిషేధిత మావోయిస్టు. పార్టీలో పనిచేస్తూ ఏడుగురు సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగి పోయి నట్లు సోమవారం వెల్లడించారు. వీరికి ప్రభుత్వాన్ని నుంచి అందవలసిన అందజేశారు. పొడియం మంగు అలియాస్ దేవేందర్( 24) పామేడు పోలీస్ స్టేషన్. తుమ్మేరు గ్రామం. బీజాపూర్ జిల్లా 4 లక్షల రివార్డు. మడకం అడిమే అలియాస్ అనూష (23 ) కురుకుట్ పాడ్ చర్ల మండలం 4 లక్షల రివార్డు. కోరం సోమయ్య అలియాస్ సోమ (20)గొల్ల గొప్ప గ్రామం ఎటపాక అల్లూరి సీతారామరాజు జిల్లా. లక్ష రివార్డు సొడ్డి పొజ్జి అలియాస్ చిలక( 25) దోకుపాడు గ్రామం కిస్టారం పాడు సుకుమా జిల్లా నాలుగు లక్షల రివార్డు. మడిమి సోమిడి అలియాస్ రమ్య ( 22) దోకు పాడు గ్రామం కిష్టారం పిఎస్ సుకుమ జిల్లా నాలుగు లక్షల రివార్డు. మడకం ఇడిమయ్య అలియాస్ మహేష్(22) అడవి రామారావు గ్రామం ఆళ్లపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 1. లక్ష రివార్డు. వ్యక్తి లక్ష్మయ్య అలియాస్ కల్లు(22) కారం పాడు గ్రామం చర్ల మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 1. లక్ష రివార్డు. నగదు చెక్కులను అందజేశారు సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిపిఐ నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023. 2024 లో లొంగిపోయిన 26 మంది మావోయిస్టు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన నగదును వారి పునరావసం కోసం అందజేసినట్లు తెలిపారు సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం రాబోయే అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా పార్టీలో చేర్చుకొని వారిచేత చట్ట వ్యతిరేక కార్యకర్తలు చేయిస్తున్నారు వారి సిద్ధాంతాలు నచ్చక లొంగిపోయినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి సాయి మనోహర్. దుమ్మ గూడెం సిఐ బి అశోక్.చర్ల సీఐ రాజు వర్మ పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

## -వాడవాడలా శతాబ్ది సంబురాలు జరుపుకుందాం
## - పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ వేగవంతం చేయాలి
## - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంస్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, సహాయ కార్యదర్శుల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే ఒంటరిగా పోటీచేసేందుకు కూడా సిద్ధంగా వుండాలన్నరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమాలవైపుకు నడిపించాలన్నారు. పాలకులు ఇచ్చిన హామీల అమలుకోసం ఉద్యమించాలని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేవిధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. డిసెంబర్ 26నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వాడవాడలా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి సీపీఐ పోరాట చరిత్ర, త్యాగాలను ప్రజలకు వివరించాలని, గ్రామలతోపాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో భారీ బహిరంగ సభలు నిర్వహణకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యానికి చేరువలో గున్నామని, మిగిలిన సభ్యత్వం పూర్తి చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూకమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని అందుకే అగుణంగా ప్రజా ఉద్యమాలు మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగిడుతున్న వేళ పార్టీ నిర్మాణం పై దృష్టిసా రించాలని కోరారు. బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణమే అమరులకు మనమిచ్చే నివాళి అని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన గ్రామ స్థాయి నుంచి ప్రజా ఆందోళనలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగం కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే పార్టీకి ఆదరణ పెరు గుతుందన్నారు. పార్టీ శతజయంతి ప్రారంభ సభ ఈనెల 30న నల్లగొండలో జరుగుతుందని జాతీయ స్థాయి ముగింపు సభ 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతుందని ఈ సందర్భంగా




రెండు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముందు ఇటీవల మృతిచెందిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, వివిధ స్థాయిల్లో పనిచేసి మృతిచెందిన వారికి నివాళు లర్పించారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కె సారయ్య, మున్నా లక్ష్మికుమారి, కమటం వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్, మండలాలు, పట్టణాల కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షుడు సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి

భద్రాచలం డిసెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:16-12-2024 న సీఎం కప్ 2024 లో భాగంగా భద్రాచలం సిటీ సెంటర్ నందు జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సీఎం 2024 కప్ లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అత్యధికంగా పాల్గొని జిల్లాస్థాయిలోనూరాష్ట్రస్థాయిలోనూప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు వేదిక మీద ఉన్నటువంటి ప్రముఖుల చేత మరియు అసోసియేషన్ సభ్యుల చేతుల మీద నుండి సర్టిఫికెట్లు పంచడంజరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,విమల్లేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, లకావత్ వెంకటేశ్వర్లు, పవర్ లిఫ్టింగ్ జిల్లా కార్యదర్శి, జివి రామిరెడ్డి,జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,జిల్లా కోశాధికారి,మహంతి వెంకటకృష్ణాజి, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు, గాదె మాధవరెడ్డి,, నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్, ఎస్కే అబ్దుల్ ఫరూక్, కావేటి రమేష్ సమీముద్దీన్, భోగాల వీరారెడ్డి, మరియు జిల్లాలోని క్రీడాకారులు, మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# బొగ్గు రవాణాలో కే సి హెచ్ పి కీలక పాత్ర

## - మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రామచందర్ (జిఎం), మణుగూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టి డిపార్ట్మెంట్ బృందం మణుగూరు ఏరియా వ్యాప్తంగా ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమలలో భాగంగా సోమవారం నాడు మల్టి డిపార్ట్మెంట్ బృందం తనిఖీ బృందం మణుగూరు ఏరియా కేసిహెచ్పిను సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రామచందర్ (జిఎం) ముందుగా కేసీహెచ్పిలో ప్రసంగిస్తూ... బొగ్గు రవాణాలో కేసిహెచ్పి కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి బొగ్గు సరఫరాలో, రవాణాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా యంత్రాల పనితీరును అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉండాలి. కేసిహెచ్పి పని తీరు ప్రతిక్షణం ఎంతో విలువైనది కాబట్టి బ్రేక్ డౌన్ జరిగే అవకాశాలను ముందుగానే పసిగట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవడం అలాగే ఏదేని కారణం వల్ల బ్రేక్ డౌన్ జరిగిన ఎడల వెంటనే మరమ్మత్తులు జరిపేందుకు సంబందిత అదనపు పరికరాలు ముందస్తుగానే సిద్ధంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా బొగ్గు రవాణాలో వినియోగదారులకు సంతృప్తి కలిగేలా నాణ్యమైన బొగ్గును అందించేందుకు సెల్ పిక్కింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అలాగే నిత్యం బొగ్గు లోడింగ్ ప్రక్రియలో పాల్గొనే కార్మికుడు, సుపర్వైజర్లు ఎల్లపుడూ పూర్తి స్థాయిలో రక్షణ పరికరాలు ధరిస్తూ, రక్షణ పరిధిలో పని చేయాలి. అలాగే దుమ్ము, ధూళి మరియు వాయు కాలుష్యంతో ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతినకుండా అనునిత్యం కేసిహెచ్పి ప్రాంగణంలో, పరిసరాలలో వాటర్ స్ప్రేయింగ్ చేస్తుండాలని సూచించారు. అలాగే వాయు కాలుష్య నివారణలో వృక్షాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి కాబట్టి కేసిహెచ్పి పని ప్రదేశాలలో, పరిసర ప్రాంతాల్లో విరివిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షిస్తూ వృక్ష్య సంపదను పెంచేందుకు కృషి చేయాలని తెలియజేశారు. మణుగూరు ఏరియా కేసిహెచ్పి వార్షిక బొగ్గు రవాణా లక్ష్యం గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ , ఏరియా ఇంజినీర్ ఆర్ .శ్రీనివాస్, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్ డిజిఎం (ఐఈడి) కే వెంకట్ రావు , డిజిఎం (ఫైనాన్స్) ఎం. అనురాధా




ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు సీనియర్ పర్సనల్ అధికారి ఓంకార్ బాపు ఎస్ఈ (ఐఈడి) శ్రీనివాస్, ఇతర అధికారులు మరియు కేసీహెచ్పి ఉద్యోగులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

## - నిర్వాసితులతో కలిసి ఎమ్మార్వో కు సిపిఎం వినతి

భద్రాచలం డిసెంబర్ 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ వెనుక రాజీవ్ నగర్ కాలనీలోని మనుబోతుల చెరువు నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం సందర్భంగా అక్కడ నివాసంఉంటున్న14,కుటుంబాలకు చెందిన ఇండ్లను తొలగించి నిర్మాణం చేపట్టారని, తొలగించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామనిఆనాడుబాధ్యతల్లో ఉన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఆర్ డి ఓ శివన్నారాయణ రెడ్డి, ఎంఆర్ఓ రామకృష్ణ ఐ.టి. డి.ఏ.ఏ ఈ గోపాల్ లు ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య,సమక్షంలో చర్చించి ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాక మొదటగా మీకే ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రభుత్వ అధికారులు ఇండ్లు మొత్తం తొలగించి ఆ స్థానంలో డబుల్ బెడ్ రూమ్ఇండ్లు నిర్మించారని, కానీ నిర్వాసితులను ఇండ్లు కేటాయించలేదని నిర్వాసితులు సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు గత తొమ్మిది సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రథమంగా వారికే ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని విస్మరించడం సరైంది కాదని అన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు నిర్వాసితులు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని అయినా వారికి ఇండ్లు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవ వాస్తవాలను విచారించి బాధితులుగా ఉన్న నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి నిర్వాసితులు బంటు రామకృష్ణ, వెట్టి చిలకమ్మా, కళావతి, సావిత్రి, హిమాంబి, గంగమ్మ, నాగమణి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**-ఏ ఆపద వచ్చిన అన్న అంటే నేనున్నా అనే వ్యక్తి మా లక్ష్మణ్ కుమార్ అన్న లి - లిపూదారి రమేష్**

**- ఆపదలో ఉన్నవారికి మన వంతు సహాయం చేద్దాం. పూదారి రమేష్**

వెల్గటూర్ డిసెంబర్ 16(నిజం చెపుతాం )వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామాము లో గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన పిట్టల మొగిలి దశదినకర్మ కి గాను ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం మృతుడి కుటుంబానికి అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూదరి రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు దుంపటి సత్యం,యూత్ అధ్యక్షులు కూసా వినోద్, ఉపాధ్యక్షుడు మొకేనాపెల్లి సత్యం నాయకులు అన్నమనేని సత్యనారాయణ రావు,కుమ్మరి రవి,సప్ప తిరుపతి, కొత్తపెల్లి రాజు, ఇంజపూరి రాకేష్ తదితరులు తరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఆర్కే6 మైన్ యందు రక్షణ వారోత్సవాలు



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం చెప్తాం) డిసెంబర్ 16 55వ రక్షణ వారోత్సవాల సందర్భంగా ఆర్కే సిక్స్ గనిపై రక్షణ తనిఖీ బృందంలోని సభ్యులు బి సైదులు జిఎం ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ కట్ట శ్రీధర్ అడిషనల్ మేనేజర్ వి రాధాకృష్ణ డివైస్ స్ ఈ ఆర్ దామోదర్ జూనియర్ ఎస్ఓ ఉజ్వల బద్యోపాఖ్యాయ నీలేష్ మహేంద్ర డిప్యూటీ మేనేజర్ జే శ్రీనివాసరావు అడిషనల్ మేనేజర్ బ్రహ్మయ్య మెడికల్ సూపర్ ఎంటర్ సంపత్ సాయిబాబా ఏం శరత్ చంద్ర గార్లు విచ్చేశారు ఇందులో భాగంగా ముఖ్య అతిధులు ఎల్వి సూర్యనారాయణ జనరల్ మేనేజర్ శ్రీరాంపూర్ గారు సేఫ్టీ అవగాహన గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్షణ పై ప్రత్యేక దృష్టి సాధించి ఉత్పత్తి తీయాలని కోరినారు రక్షణ అనేది తన ఇంటి నుండే మొదలవ్వాలని ప్రతి ఒక్కరూ రక్షణ పై అవగాహన పెంచుకొని రక్షణతో కూడిన ఉత్పత్తిని తీయాలని సూచించారు తదుపరి శ్రీ సైదులు జిఎం ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ గారు మాట్లాడుతూ మనమెంత ఉత్పత్తి చేసిన ప్రమాదరహిత ఉత్పత్తిని సాధించిన నాడే అసలైన ఉత్పత్తి సాధించినట్లు భావించాలని మరియు కార్మికులందరూ రక్షణ పరికరాలను ధరిస్తూ రక్షణ సూత్రాలను పాటిస్తూ ప్రమాదరహిత పని సంస్కృతిని పెంపొందించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఎస్.కె బాజీ సైదా ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఏఐటీయూసీ గారు కార్మికులు తమ తమ విధులలో పూర్తి అవగాహన కలిగి ఉండి పని పట్ల అప్రమత్తతో కలిగి ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఆర్కే5%ు%6 గ్రూప్ ఏజెంట్ ఎన్ శ్రీధర్ గారు మాట్లాడుతూ ఆర్కె సిక్స్ గని కార్మికులకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదరహిత గనిగా నిలబెట్టాలని కోరినారు ఈ రక్షణ తనిఖీలలో ఆర్కే సిక్స్ గని సేఫ్టీ కమిటీ మెంబర్లు రఘువరన్ ముత్యాలు సురేషు రామ్ చందర్ మల్లేష్ కృష్ణమూర్తి అశోకు వనం రవికుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి గని మేనేజర్ శ్రీధర్ రావు ఏ ఎస్ ఓ శ్రీరాంపూర్ శ్రీనివాస భట్టాచార్య గ్రూప్ ఇంజనీర్ కాదాసి శ్రీనివాస్ రక్షణాధికారి రాం నరసయ్య వెంటిలేషన్ ఆఫీసర్ మర్రి కొమరయ్య అడిషనల్ మేనేజర్ శ్యాం కుమార్ సురేందర్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సహదేవ్ ప్రసాద్ వర్మ సర్వే ఆఫీసర్ రంజిత్ శ్రీనివాస్ అండర్ మేనేజర్ గుర్తింపు సంఘం నాయకులు సదానందం ఫిట్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు ఇందులో భాగంగా కార్మికులు ప్రదర్శించిన నాటికలు ప్రత్యేక ఆకర్షణగా మిగిలాయి అలాగే డప్పు వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మలు పోతురాజు వేషం ఆకర్షణగా నిలిచాయి

## నాచారం డివిజన్ లోని పలు సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం



**- నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 ( నిజం చెబుతాం ) నాచారం డివిజన్లో కొల సమస్యల పరిష్కారానికి చేదును మంజూరు కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ కు వినతిపత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్,అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు అయిన 64 లక్షల నిధులు కన్సెల్ అవ్వగా బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని తిరిగి నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తక్షణమే మంజూరు చేయటం జరిగింది.అలాగే రామ్ రెడ్డి నగర్ లోని వర్షపు నీటి సమస్య పరిష్కారానికి ఇదివరకు ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో నుండి ఉన్న నాలా స్థానం లో పైపులైన్ వేయించాలని కోరడం జరిగింది.అలాగే రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ఇంద్రానగర్ రవీంద్ర నగర్ వైపు ప్రజలకు ఒక పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో హాస్టల్స్ నందు పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం వేతనాలు వెంటనే విడుదల చేయాలి...

భద్రాచలం డిసెంబర్ 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి గిరిజన ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్ లలో ఏం ఏఎన్ఎం గా పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు 10 నెలలు అవుతున్న వేతనాలు చెల్లించట్లేదు అంటూ పీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిచారు. తదుపరి అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగినది, అనంతరం జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గత పది నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన ఏఎన్ఎంలు , అధికారులు 24 గంటలు పని చేయించుకుంటూ , చేయించుకునే దాంట్లో ఒత్తిడి చేసి పని చేయించుకుంటూ సకాలంలో వేతనాలు ఇచ్చే దానిలో మాత్రం వారినిఏమాత్రంపట్టించుకోకపోవటాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఐటీడీఏ అధికారి డేవిడ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం ఐటిడిఏ అధికారులు స్పందించి వారి వేతనాలు విడుదల కోసం కృషి చేయాలని ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేసినారు వారిని అవుట్సోర్సింగ్ విధానం నుండి కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి ఏజెన్సీ లేకుండా ప్రభుత్వమే డైరెక్టుగా వారి అకౌంట్లో వేతనాలు వేయాలని అలాగే వారందరినీ రెగ్యులర్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని వారికి రావలసిన ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసినారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు మీనమేషాలు లెక్కవేయకుండా వారి వేతనాల సమస్య మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమ%శీ% బి పద్మ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంఘ బాధ్యులు వి, కౌసల్య, ఏ ,సరిత, లక్ష్మి, వై సుధారాణి, జి కుమారి, బి శ్రావణి , స్వరూప ,టి శ్రావణి ,ఏ నాగమణి పాల్గొన్నారు.



# జిఎం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం

**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తూ వాటిని పరిరక్షిందాలని సింగరేణి కాలరీస్ చైర్మెన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ బలరామ్ నాయక్, ఐఆర్ఎస్ ఇచ్చిన ఆదేశం మేరకు మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లు మరియు కాలనీలలో మొక్కలు నాటి కార్యక్రమం కొనసాగుతున్న క్రమంలోనే జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ లాంఛనంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎస్%ు%పిసి విభాగం సిబ్బంది మరియు అన్ని విభాగాల అధికారులు రకరకాల పూల మొక్కలు నాటి వాటి పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముందుగా మొక్క నాటిన అనంతరం మాట్లాడుతూ... అమ్మ వొడిలో దొరికే స్వచ్ఛమైన హాయి ప్రపంచం మొత్తంలో ఒక్క ప్రకృతి వొడిలోనే దొరుకుతుంది. మనల్ని కాలుష్యం నుండి కాపాడుతూ స్వచ్ఛమైన ప్రాణ వాయువునిస్తు ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే హరిత వికాసానికి ఎంతగా పాటు పడితే మనకు మన కుటుంబ సభ్యులకు సమాజం మొత్తానికి అంతగా మేలు జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతు, వాటిని పరిరక్షిస్తూ ప్రకృతి అందించే అమూల్య సేవలతో ఆరోగ్యంగా ప్రశాంతంగా జీవిందాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ ఏ ఎస్ ఓవెంకట రామరావు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం(ఫినాన్స్)ఎం. అనురాధడిజిఎం (ఐఈడి) కే వెంకట రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే. శ్రీనివాస్ ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ వి.రామేశ్వర రావు సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్



అధికారులు, సర్వే అధికారి సర్వర్ నబీ జూనియర్ ఇన్స్పెక్టర్ రాయనర్సు , సెక్యూరిటీ సిబ్బంది, జిఎం కార్యాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మెనూ ను తప్పనిసరిగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**- ప్రతి పాఠశాల, వసతి గృహాలలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 126 ( నిజం న్యూస్)విద్యార్థిని విద్యార్థుల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ, డైట్ చార్జీలు తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం నారాయణపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాల సందర్శనకు వచ్చిన కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతన మెనూ ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు అని చెప్పారు. 8 సంవత్సరాల తర్వాత 40 శాతం డైట్ , 16 సంవత్సరాల తర్వాత 200శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి హాస్టల్లో తల్లిదండ్రులు, పిల్లలు ఈ నూతన మెనూ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో ఐఏఎస్, ఐపీఎస్, ఆల్ ఇండియా సర్వీసెస్ కు చెందిన సీనియర్ అధికారులు నూతన మెనూ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. నూతన మెనూ అమలులో ప్రోటోకాల్ పాటించాలని, హెడ్ బుక్ నిర్వహించాలన్నారు. కిచెన్, స్టోరేజ్, పర్చేజ్ లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇకపై ప్రతివారం వివిధ రకాల వంటలతో విద్యార్థులు రుచికరమైన అల్పాహారం, భోజనం చేస్తారని చెప్పారు. వంట చేసే సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలని, ఇంట్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో, వసతి గృహాల్లో కూడా అవే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్టాఫ్ కమిటీ టేస్ట్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తప్పనిసరిగా టీచర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని, అలాగే మిస్ కమిటీ పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నెలలో ప్రతి రెండో




శనివారం విజిట్ చేస్తారని, ఆ సమయంలో ఏమైనా సమస్యలు గుర్తిస్తే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు సమన్వయంతో పనిచేస్తే నే కొత్త మెనూ సక్రమంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని, జిల్లాస్థాయి అధికారులు ఆ ఫిర్యాదుల పెట్టెలో విద్యార్థులు వేసిన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. తాను స్థానిక గురుకుల పాఠశాలను ఐదు సార్లు సందర్శించానని, ఒకరోజు విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయి ఇక్కడే రాత్రి భోజనం చేసి బస కూడా చేశానని గుర్తు చేశారు. విద్యార్థులకు పోషక ఆహారంతో పాటు చక్కటి విద్యను అందించేందుకు అందరం కృషి చేద్దామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పోషకాహారం, విద్యను పొందడం విద్యార్థుల హక్కు అని తెలిపారు. కొత్త మెనూ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, అమలు చేయాల్సిన బాధ్యత అందరిదని అన్నారాయన. పోలీసు శాఖ తరపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్ లో నూతన మెనూ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కొత్త మెనూ ప్రకారం భోజనం ఎలా ఉందని విద్యార్థినులను, తల్లిదండ్రుల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకుముందు కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ ఆకృతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, వ్యవసాయంమార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ మహేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ యామిని, అధ్యాపక బృందం, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత హక్కుకు భంగం కలగకుండా చూడాలి

**- జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలుపై సమీక్ష.**

**- తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 ( నిజం న్యూస్)జాతీయ ఆహార భద్రత చట్టం 2013, ఆమలు పై జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు తెలంగాణ ఆహార కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి,రంగినేని శారద, బుక్య జ్యోతి, ఎం భారతి, అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీవో రామచంద్రనాయక్ తో కలిసి తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పర్యవేక్షిస్తుందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో కమిషన్ సభ్యులతో కలిసి పాఠశాలలలో మధ్యాహ్న భోజనం నాణ్యత, అంగన్వాడీలు, వసతి గృహాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహించామన్నారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీలు సంతృప్తిని ఇచ్చాయన్నారు.ఒకటి రెండు చోట్ల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఆహార విషయంలో మెనూ ప్రకారం లేకపోవడంపై సంబంధిత సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, లోపాలను సరిచేసుకుని నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం -2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందని సమీక్షలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మెనూ ప్రకారం హాస్టళ్లలో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామన్నారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారం అందించాలని, అధికారులంతా శ్రద్ధ వహించాలన్నారు. కాగా సమీక్షకు ముందు ఆహార కమిషన్ బృందం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి సంబంధించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని అందించాలని హెచ్ఎం ను ఆదేశించారు. పాఠశాలకు గుడ్ల సరఫరా సక్రమంగా జరగకపోవడంపై డీఈవో దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదని హెచ్ఎం ను కమిషన్ సభ్యులు ప్రశ్నించారు. మెనూ ను ఎందుకు అమలు చేయడం లేదని హెచ్ఎం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేస్తున్నారా లేదా అని కమిషన్ సభ్యులు అడిగి



తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు కమిషన్ సభ్యుల కు ఫిర్యాదు చేయడంతో వంట ఏజెన్సీ నిర్వాహలను కమిషన్ సభ్యులు నిలదీశారు. తమకు బిల్లులు రావడంలేదని ఏజెన్సీ సభ్యులు తెలపడంతో, బిల్లులు రాకపోతే తప్పుకోవాలని వారు సూచించారు. వారానికి మూడుసార్లు గుడ్లు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల ఆహార భద్రత విషయంలో కమిషన్ రాజీపడే ప్రసక్తే లేదని సభ్యులు స్పష్టం చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేతుల్లో మోసపోయిన మరో వర్గం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

**- ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 ( నిజం చెబుతాం )సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లకు బిజెపి పార్టీ తప్పక మద్దతుగా ఉంటుంది..నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొదటి దఫా కేసీఆర్ పాలన నిజాం ప్రభుత్వ పాలనపోయి నేడు రేవంత్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలన వచ్చింది..పదవి కొరకు ఎన్నికల ముందు కన్నా ముమ్మరంగా డిల్లీకి మూటలు మోస్తూ సంవత్సర కాలంలో 80 రోజులకు పైగా డిల్లి చుట్టూ చక్కర్లు కొట్టే సమయం ఉంది కానీ,నమ్మి ఓట్లు వేసి గెలిపించిన దాదాపు 20 వేల మంది సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దగ్గరకు వచ్చే సమయం మాత్రం లేదు...ఒక్కొకరు తమ జీవితంలో 1/3 వ వంతు జీవితం 20 సంవత్సరాలకు పైగా ఈ ఉద్యోగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నుముకగా పనిచేస్తున్నారు.సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు ఎన్నికల ముందుగా హామీ ఇచ్చిన విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను మెరిట్,రోస్టర్,ఇంటర్వ్యూ ప్రాతిపాదికన పర్మినెంట్ చేయాలి..సమగ్ర శిక్షా అభియాన్ ను విద్యా శాఖలో విలీనం




చేయాలి..ఉద్యోగ స్థిరీకరణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు స్థిరత్వం కల్పించాలి.పెండింగ్ వేతనాల పూర్తి బకాయిలు చెల్లింపు మరియు ఇక నుండి క్రమం తప్పకుండా సమయానికి వేతనాలు చెల్లించాలి..పునర్వ్యవస్థీకరణ స్పష్టత ఉద్యోగుల భవిష్యత్తును సురక్షితంగా ఉండేలా స్పష్టమైన పథకాలను ప్రకటించాలి.ఉద్యోగ భద్రతతో పాటు వారికి 10 లక్షల రూపాయల కుటుంబ ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలి.పదవీ విరమణకు దగ్గరలో ఉన్న వారికి విరమణ బెనిఫిట్ లు అందించాలి...

## గ్యాదర్ కిషోర్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 ( నిజం చెబుతాం )బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఫారుక్, శ్యామ్ ల తో కలిసి తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గ్యాదర్ కిషోర్ నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రీ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 ( నిజం చెబుతాం )ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లోఉప్పల్ చర్చి ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో జరిగిన ప్రి-క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ,క్రైస్తవ మత పెద్దలు, పలువురు కాలనీ సభ్యులు , భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు.క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరికీ ముందస్తు (అడ్వాన్స్) క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను రజిత పరమేశ్వర్ రెడ్డి తెలియజేశారు. “ఈ పండుగ ప్రేమ, శాంతి, ఆనందాలను అందరికీ పంచాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. రజిత పరమేశ్వర్ రెడ్డి ,గోనే ఫిలిప్స్ తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారుఈ కార్యక్రమం లో యూ సి పి డబ్ల్యు ఏ బిషప్ జాషువ,సల్ల ప్రభాకర్ రెడ్డి ఆనంద్ కుమార్ రమేష్ బాబు వసంత కుమార్,అగ్రిప్ప రాజు,గోనె అనిల్ కుమార్,ఆనంద్ గ్లోయ్ హెప్జిబహ్,రమేష్ పాల్ ,జాన్ వెస్లీ , తేజోమయ పాల్గొన్నారు

## ఉమిద్ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు..




శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 ( నిజం చెపుతాం ) : – ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం సురభి కాలనీ నందు ఉమిద్ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ వారు. ఆశ్రయం సామాజిక ఉత్తర మరియు సాధికారత కేంద్రం సంస్థ డైరెక్టర్ శివకుమార్ రాజీవ్ యాదవ్ ఇండియా సెంటర్స్ హెడ్. ఇది మొట్టమొదటిసారిగా మన శేరిలింగంపల్లి సురభి కాలనీ సురభి యువసేన బిల్డింగ్ లో నిర్వహిస్తున్నారు వీరు నేర్పించే ఉచిత కార్యక్రమాలు కమ్యూనిటీ స్కూల్స్ కంప్యూటర్ తరగతులు స్పోకెన్ ఇంగ్లీష్ విలువలు మరియు విద్య కళ అండ్ క్రాఫ్ట్ తరగతులు సంగీతం నృత్యం స్టోరీలు చెప్పడం నిర్వహిస్తున్నారు దీనికి ముఖ్యఅతిథిగా మారబోయిన రవి యాదవ్, సురభి యువసేన ప్రెసిడెంట్ పుజిత్ సాయి , సెక్రెటరీ శ్రీకర్ మహేష్,కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఎస్ ఏ చంద్రశేఖర్ మరియు తదితరులు. కార్యక్రమాన్ని ప్రారంభించిన చందానగర్ ఎస్ఐ ఆంజనేయులు మరియు శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు తదితరులు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఒక గ్రామం ఒక మండలం, ఒక నియోజకవర్గం ఒక జిల్లా ఒక రాష్ట్రం ఒక దేశం సంపూర్ణంగా అభివృద్ధిగా ఉండాలంటే అది ఒక చదువు వల్లే సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమం చేపట్టిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం తెలియజేస్తూ మీ ఆశ్రమానికి అండగా తోడుగా ఉంటామని పేర్కొన్నారు.

## కమలా నగర్ వాసులు కార్పొరేటర్ సిఎన్ రెడ్డిని సన్మానించారు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 16(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని కమలా నగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్వాసితులు ఇటీవల కార్పొరేటర్ సీఎన్ రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సీఎన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు నిర్వాసితులు కార్పొరేటర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ సిఎన్రెడ్డి అంకితభావం పట్టుదలతో తమ కలలను సొంతం చేసుకున్నారని కొనియాడార వారి జీవితాలను మెరుగుపర్చడంలో అతని ప్రయత్నాలు కీలకంగా ఉన్నాయని వారు అంగీకరించారు కార్యక్రమంలో కమలా నగర్ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్వాసితులు కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# జియాగూడ శ్రీ రంగనాథ స్వామి టెంపుల్ లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం...

**- నెల రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలు...**

**- వచ్చే నెల 10న వైకుంఠ ఏకాదశి పర్వం...**

గండిపేట్, డిసెంబర్ 16 (నిజం చెపుతాం): జియాగూడ శ్రీ రంగనాథ స్వామి టెంపుల్ లో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నెల రోజులపాటు కొనసాగుతాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శృంగారం తిరువేంగళ చార్యులు ఎస్టీ చారి, అర్చకులు శృంగారం శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల 10వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకొని, రెండు గంటలకు మూలవిరాట్ అభిషేకం తో పాటు వస్త్రాలంకరణ, తోమల సేవ, తిరుప్పావై సేవా కాలం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాల భోగ నివేదనం, మంగళ శాసనం అనంతరం ఉదయం ఐదు గంటలకు వైకుంఠ ద్వార దర్శనం, భక్తులకు గరుడ వాహన సేవ దర్శనం ఉంటుందని తెలిపారు. వచ్చే నెల సంక్రాంతి పండుగ పురస్కరించుకొని 13వ తేదీన శ్రీ గోదా శ్రీ రంగనాథ స్వామి వారి అభిషేకంతో పాటు శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు ఉంటాయని తెలిపారు. వచ్చే నెల 14న శ్రీ రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కార్యక్రమాలు కొనసాగుతాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. 30 రోజులపాటు ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు స్వామివారి కి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని తెలిపారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని వచ్చేనెల 10వ తేదీన సుమారు లక్ష మంది పైనే భక్తులు శ్రీ వైకుంఠనాధుని దర్శించుకుంటారని తెలిపారు. అందుకోసం ఏర్పాట్లు ఇప్పటినుంచి కొనసాగుతున్నాయని చెప్పారు.



# ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకి సేవ చేయడంలోనే నిజమైన ఆనందం



శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 ( నిజం చెపుతాం ) : – ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉన్నది ట్రస్ట్ చైర్మన్ ,మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ చదువుకు పేద ,ధనిక అనే తారతమ్యం లేదు కావున మీరంతా గొప్పగా చదువుకొని మీ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చెయ్యాలి ట్రస్ట్ సెక్రటరీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. ఈరోజు మసీదు బండ కొండాపూర్ హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బట్టలు, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ యజమాన్యం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో మా ట్రస్ట్ గత 20 సంవత్సరాలుగా అనేక సేవ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపమని సంతోషిస్తూ మీరంతా బాగా చదువుకొని ఈ సమాజానికి మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు , మీకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ,మునుముందు కూడా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంలోమా ట్రస్టు మీకు అందుబాటులో ఉంటుందని తెలుపుతూ విద్యార్థినీ, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే మా యొక్క సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆస్పత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించి అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయిస్తామని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి , శ్రీనివాస్ ,సదానంద్ యాదవ్, ఆంజనేయులు సాగర్, శ్రీశైలం,రాజు యాదవ్ ,కుమార్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, చంద్రశేఖర్, లక్ష్మణ్, పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 ( నిజం చెపుతాం ) : –శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నేతాజీ నగర్ కాలనీలో ప్రధాన సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో సిసి రోడ్లు ఎక్కడెక్కడ వేయాలో వాటి గురించి మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల గురించి జిహెచ్ఎంసి ప్రజావాణిలో సంబంధిత అధికారులకు సమస్యలను వివరించి ఇంకా ఏ సమస్యలు ఉన్నాయో వాటి పరిష్కారం గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నేతాజీ నగర్ లో ప్రధాన సమస్య మురుగునీరు ఔట్లెట్ డ్రైనేజీ నీరు అవుట్ లెట్ కాలనీలో పెద్ద నాలా నిర్మాణం జరుగుతుంది. దానికి ఆక్టివేట్ ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు పెట్టడం జరిగింది.ఈ ప్రజావాణిలో ప్రధానంగా వీధిలైట్లు మరమ్మతు చేయాలి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలని వీధి వీధిలైట్లు చాలా రోజుల నుంచి చాలా గల్లీలో వెలగట్లేదు వీధిలైట్లు మరమ్మత్తులు చేయాలని నల్లగండ్ల చెరువు నుండి పెద్దనాల నిర్మాణం జరుగుతుంది నేతాజీ నగర్ కాలనీకి ఆనుకొని ఉండడం వల్ల అవుట్లెట్ కూడా ఇవ్వాలి అని అడగడం జరిగింది నేతాజీ నగర్ లో ఔట్లెట్ లేక మురుగునీరు నిలబడి ఈగలు దోమలు విజృంభిస్తున్నాయి తద్వారా జనాలు చాలా కాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దోమల ఈగల వల్ల విష జ్వరాలు ప్రబులుతున్నాయి కానీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పెద్దనాలకి ఔట్లెట్లు మూడుచోట కల్పించాలి అని అడిగారు ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, శారద, మోహన్ చారి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన ఇర్విన్ విద్యార్థులు

మాడ్గుల డిసెంబర్ 16 (నిజం చెపుతాం): రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పోటీల సంబరాలలో ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో రాత పరీక్ష, యాక్టివిటీ టెస్ట్, రాఫీడు ఫైర్ క్విజ్, అడియో విజువల్స్ క్విజ్ లలో సైన్స్ చెకుముకి సంబరాలు ఈనెల 14,15,16 న అదిలాబాద్ జిల్లాలో జరగగా రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని పీఎం శ్రీ ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుతోట శ్రోహిత్ పదవ తరగతి, సూదిని నచ్చికేత్ రెడ్డి 9వ తరగతి, ఆకుతోట శివకుమార్ ఎనిమిదవ తరగతి 33 జిల్లాల విద్యార్థులతో పోటీపడి ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్టు ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యార్థులకు గైడ్ టీచరుగా కరుణాకర్ రెడ్డి బాలు నాయక్ వ్యవహరించారని ఆయన తెలిపారు.



# అంబర్ పెట్ డివిజన్ బాపునగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: డిసెంబర్16( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలని రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు,వినియోగంలో లేనటువంటి చేతిపంపును పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ వినియోగంలో లేనటువంటి చేతిపంపును వెంటనే మరమ్మతులు చేసి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని తెలియజేశారు,అలాగే వీలైనంత త్వరలో రోడ్ ప్యాచ్ వర్క్ పనులను చేపిస్తానని తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నజయ్ ముదిరాజ్,వెంకటేష్,సంతోష్ చారి,స్థానిక బస్తి ప్రజలు బాబురావు,సయ్యద్ ఉస్మాన్,సలీం,యాసిన్ గంగారాం,లక్ష్మణ్,అబ్దుల్ అమిత్ ఖాన్,వెంకటేష్, నారాయణ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# చిన్ననాటి పోలీస్ మిత్రుడికి సన్మానం..



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 16 షాద్ నగర్ పట్టణానికి చెందిన అలీం 2018 మరియు 2020 బ్యాచ్ లలో %ు+ూా% కానిస్టేబుల్ గా ఎంపికై తిరిగి 2024 బ్యాచ్ లో సైబరాబాద్ %ూా=% కానిస్టేబుల్ గా ఎంపికైన మిత్రుడు అలీం కు చిన్న నాటి మిత్రులందరూ కలిసి సన్మానం చేశారు. తమ మిత్రుడు అభివృద్ధి లోకి రావడం ఆనందదాయకం అన్నారు.. సన్మానం చేసిన వారిలో లింగారెడ్డి గూడా డిప్యూటీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఫకీర్ పాషా,నీరటి వాసు, మల్లేష్, వీరేష్ గౌడ్,రవి యాదవ్, యాదయ్య,ఖదీర్, ఖాజా పాషా (లడ్డు),రవి గౌడ్, హరీశ్వర్ రెడ్డి ఉన్నారు.

# శ్రీనివాస్ నగర్లో ఫాతిమా సొసైటీ అన్నదాన కార్యక్రమం



మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్)శ్రీనివాస్ నగర్లో ఫాతిమా ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడు మొహమ్మద్ పర్వేజ్ గారు పూర్తి బాధ్యతను తీసుకుని, తోటి కార్మికులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రాజు, గోపాలకృష్ణ, యూసుఫ్, వాజిద్, వినోద్, వీటి పాలెం, జావీద్ భాయ్ ఫ్రూట్, జహంగీర్ లాల్, మొహమ్మద్ హసేన్, ఆరిఫ్, ఆశు, సైదులు, అజీమ్ తదితర ఆటో డ్రైవర్లు మరియు మెకానిక్‌లు కీలక పాత్ర పోషించారుఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నవారికి పర్వేజ్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అల్లా ప్రతి ఒక్కరికీ మేలుచేసే శక్తి ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. “సేవలోనే సంతృప్తి,” అన్న సందేశంతో భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు.

# మిర్యాలగూడలో అక్రమ కేసులపై నిరసన బి ఆర్ ఎస్ ర్యాలీ

**-మిర్యాలగూడ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి**

మిర్యాలగూడ డిసెంబర్ 16 (నిజం న్యూస్)బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే %డ% బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో…లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా… రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ..రేపు అనగా 17.12.2024 (మంగళవారం) ఉదయం 10 గంటలకు రెడ్డికాలనిలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి, రైతు బజార్ దగ్గర గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించనున్నారు.కావున మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ పట్టణ, మండల విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఉదయం 10 గంటలకు రెడ్డి కాలనీ లో గల బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కు రాగలరు.